ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com

నిజామాబాద్

20


గురువారం 3 ఆగస్టు 2017



బలోపేతం దిశగా..

- జిల్లాలో కొనసాగుతున్న టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు
- క్యాడర్‌లో పెరుగుతున్న ఉత్సాహం
- సమస్యలను వేదికల్లో వివరిస్తున్న నేతలు
- జోరుగా పార్టీలో చేరికలు

7






- గొర్రెల కొనుగోళ్లలో దళారులు, అధికారుల మిలాఖత్
- చేతివాటం ప్రదర్శిస్తున్న అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు
- రోగాల బారిన పడిన గొర్రెలను అంటగడుతున్న వైనం
- నష్టపోతున్న లబ్ధిదారులు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



ఆంధ్రజ్యోతి పరిశీలన

జిల్లాలో గొల్ల, కుర్మలకు గొర్రెల పంపిణీ పథకం అభాసుపాలవుతోంది. గొర్రెల కొనుగోళ్లలో అధికారులు, దళారులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గొర్రెలను కొనుగోలు చేస్తూ లబ్ధిదారులకు అంటగడుతున్నారు. అధికారులు, దళారులు ఆడిందే ఆటగా కొనసాగుతోంది. ఈ పథకం చెల్లింపుల్లో పారదర్శకత ఉండేందుకు థర్డ్‌పార్టీని కూడా కలెక్టర్ నియమించారు. ఆ నివేదిక ఆధారంగా పాలనపరమైన కారణాల పేరుతో ప్రభుత్వానికి పశుసంవర్ధక శాఖ జేడీని సరెండర్ కూడా చేశారు. అయితే ఆయనపై మాత్రం ఇప్పటి వరకు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



.7లో

గొర్రెల పంపిణీ పథకం.. అభాసుపాలు!

ఏడాదిలోగా శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పనులు పూర్తి

- పునరుజ్జీవం పూర్తి చేసి మరో చరిత్ర సృష్టిస్తాం
- 10న సీఎం కేసీఆర్‌చే శంకుస్థాపన
- సమైక్యరాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావ్

8లో




వరదకాలువ వద్ద రివర్స్ పంపింగ్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

నిబంధనలు కొండంత!

- ఐకేపీ ద్వారా సెల్‌ఫోన్, సైకిళ్ల రుణాల మాట ఉత్తదే
- సవాలక్ష షరతులతో అందకుండా పోతున్న రుణాలు
- ప్రకటనతో ఊదరగొడుతున్న అధికారులు.. పట్టించుకోని సీఏలు

7





ఇచ్చే రుణం గోరంత.. కానీ ఆ రుణం పొందాలంటే కొండంత నిబంధనలు విధిస్తున్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళా సభ్యులకు స్మార్ట్‌ఫోన్లు, సైకిళ్లు, గేదెలు, కిరాణ దుకాణం నూతనంగా ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు ఇస్తామని ఊదరగొడుతున్న అధికారులు.. ఆచరణలో అమలు చేయడం లేదు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో తమవంతు పాత్ర పోషించాల్సిన సీఏలు విధుల పట్ల పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం.

(బోధన్ టౌన్)

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

కలుపు నివారణతో అధిక దిగుబడులు

● విజయ్‌కుమార్, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, రుద్రూరు



ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం వరి పంటలో కలుపు తీసే సమయం కావడంతో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? దీంతో ఎలాంటి లాభాలు ఉంటాయి?

శాస్త్రవేత్త: ప్రస్తుతం వరి పంట సాగుచేస్తున్న రైతులు రెండో దశ కలుపు నివారణ చర్యలు చేపట్టాలి. కలుపు తీయడం పట్ల నిర్లక్ష్యం వహిస్తే పంట దిగుబడిపై దీని ప్రభావం పడుతుంది. కలుపు నివారణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: వరి పంటలో ఎప్పుడు కలుపు నివారణ చర్యలు చేపట్టాలి? నిర్లక్ష్యం వహిస్తే పంటపై ఎలాంటి ప్రభావం ఉంటుంది?

శాస్త్రవేత్త: సాధారణంగా పంటలు సాగుచేసిన పదిహేను నుంచి నలభై అయిదు రోజుల మధ్య కాలంలో, అదే దీర్ఘకాలిక పంటల్లో అయితే పదిహేను నుంచి అరవై రోజుల మధ్యకాలంలో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి, పంటకు నష్టం కలుగజేస్తాయి. ఈ కారణంగా పంటల్లో పెరిగిన కలుపు మొక్కలను సకాలంలో తొలగించేలా చర్యలు చేపట్టాలి.

ఆంధ్రజ్యోతి: పంటల సాగులో కలుపు నివారణ చర్యల్లో అలసత్వం వహిస్తే పంటల దిగుబడిపై ఏమైనా ప్రభావం ఉంటుందా?

శాస్త్రవేత్త: పంటల్లో మొలచిన కలుపును బట్టి మొక్కలు మొలచిన రెండు వారాల నుంచి గరిష్టంగా ఆరు వారాల్లోపు కలుపు నివారణా చర్యలు చేపట్టాలి. సమయానికి కలుపు తీయకపోయినా, వాతావరణ పరిస్థితి అనుకూలించకపోయినా కలుపు పనిముట్లు వ్యవసాయ పొలంలో నడవడం కష్టం. దీంతో కలుపు నివారణ అసాధ్యమవుతుంది. కొన్ని సందర్భాల్లో వాతావరణం అనుకూలించకపోయినా దంతె తిప్పడంవంటి పనులు చేపడుతుంటాం. అయితే దీంతో వరుస మధ్యలో కలుపు నివారణ చేపట్టడం అసాధ్యం. సాళ్ల మధ్య, మొక్కల మధ్య కలుపును సులువుగా నివారించాలంటే సంబంధిత మందును నిర్దేశించిన మోతాదులో తప్పనిసరిగా వాడాలి. కలుపు నివారణతో పంటల్లో మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: పంటల్లో కలుపు నివారణ కోసం రైతులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

శాస్త్రవేత్త: కలుపు నివారణకు వరిలో ప్రధానంగా యూటాఫ్లోర్, జొన్న, మొక్కజొన్నలో అట్రాజన్ మందులు చల్లుకోవాలి. కలుపు మందు వేసినప్పటికీ పంట సాగు చేసిన ఇరవై అయిదు నుంచి ముప్పై రోజుల తర్వాత వ్యవసాయ పనిముట్లతో అంతర కృషి తప్పనిసరి చేయాలి. పంటలకు సరిపోయిన కలుపు మందులు సరైన మోతాదు, సరైన సమయంలో వాడాలి. విత్తనం వేసిన ఇరవై నాలుగు గంటల నుంచి నలభై ఎనిమిది గంటల్లోపు కలుపుమందు పిచికారీ చేయాలి.

ఆంధ్రజ్యోతి: వరి పంట సాగులో కలుపు నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలు ఏమిటి?

శాస్త్రవేత్త: వరినారు వేసిన తర్వాత నాలుగు నుంచి ఎనిమిది రోజుల్లోగా కలుపు మందును ఇసుకలో కలిపి చల్లాలి. మెట్ట పొలాల్లో ఒక ఎకరాకు 250 లీటర్ల నీటిలో ఒక లీటరు కలుపు మందును కలిపి పిచికారీ చేయాలి. వరినాటులో మాత్రం ఇసుకను కలిపి చల్లాలి. సుమారు పదిహేను నుంచి ఇరవై కిలోల ఇసుకను వాడాలి. కలుపు మందును హ్యాండ్ స్ప్రేయర్‌తో మాత్రమే స్ప్రే చేయాలి. అదేవిధంగా కలుపు మందు ఆరు గంటల వరకు వర్షం రాకుండా ఉన్న సమయంలోనే చల్లాలి.

\- బోధన్ టౌన్



సెల్‌ఫోన్‌లకు రక్షణ!

❖ మొబైల్ మన్నికకు వినియోగదారుల ప్రాధాన్యం ❖ మార్కెట్‌లో పలు రకాల పౌచ్‌లు, స్టాండ్‌లు
❖ కొనుగోలుదారుల ఆసక్తికి తగిన మోడళ్లలో అందుబాటులోకి..

నిజామాబాద్ డెస్క్: సెల్‌ఫోన్‌ల వాడకం పెరిగింది. రోజు రోజుకూ మార్కెట్లోకి విలువైన ఫోన్లు విడుదలవుతున్నాయి. కంపెనీ, మోడల్ ఏదైనా, రేటు ఎంతైనా తగు జాగ్రత్తలు తీసుకోకుంటే ఎంతో ఇష్టపడి కొనుగోలు చేసిన ఫోన్ ఇంట్లో గూట్లోకి చేరుతుంది. దీనికితోడు అసలే వర్షాకాలం. నీరు పడినా.. చేయి జారినా సర్వీస్ సెంటర్‌కు చేరాల్సిందే. దీంతో సమయం, డబ్బు రెండూ వృథా అవుతాయి. అందులో ఉండే డేటా కూడా పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉంటుంది. కొన్నిసార్లయితే మరమ్మతు చేసే పరిస్థితులు లేక కొత్త ఫోన్ కొనుగోలు చేయాల్సివస్తోంది. సెల్‌ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరికీ ఈ పరిస్థితి వచ్చి ఉంటుంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది.

రక్షణ చర్యలు తప్పని సరి....

ఎన్ని డబ్బులు పెట్టి కొనుగోలు చేసినా సెల్‌ఫోన్‌కు తగు రక్షణ చర్యలు తీసుకోకుంటే చాలాసార్లు నష్టపోవాల్సి వస్తుంది. సెల్‌ఫోన్‌పై నీరు పడినా, చేయి జారి నీటిలో పడినా ఇక అంతే సంగతులు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌తో కేవలం ఎదుటివారితో మాట్లాడడమే కాకుండా ల్యాప్‌ట్యాప్, కంప్యూటర్, ఆన్‌లైన్ లావాదేవీలు, షాపింగ్, ఆడియో, వీడియో వీక్షించడం వంటి చాలా పనులను చేస్తున్నారు. సెల్‌ఫోనే ఒక ప్రపంచంగా మారిపోయింది. ఇలాంటి సమయంలో ఫోన్‌లను ఎంతో జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరముంది. ఇందుకు అనువుగా, ఆకర్షణీయంగా ఉండే పౌచ్‌లు, స్టాండ్‌లు మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి. సెల్‌ఫోన్‌కు రక్షణగానే కాకుండా సౌకర్యవంతంగా ఉంటున్నాయి.

వివిధ మోడళ్లు లభ్యం...

సెల్‌ఫోన్ మోడల్స్‌కు అనుగుణంగానే సరిపడా పౌచ్‌లు, స్టాండ్‌లు అందుబాటులో ఉంటున్నాయి. సెల్‌ఫోన్‌కు ప్రత్యేకమైన స్టాండ్‌లు, స్టాండ్ కలిగిన పౌచ్‌లను అమర్చి టేబుళ్లపై పెట్టుకుని చూసుకునే వీలుగా అందుబాటులోకి వచ్చాయి. వీటిని రబ్బరుతో తయారుచేయడంతో చేతిలోనుంచి జారిపోకుండా ఉంటోంది. ఒకవేళ ప్రమాదవశాత్తు జారిపడినా నీళ్లు పోకుండా, దెబ్బతినకుండా సెల్‌ఫోన్‌కు రక్షణగా ఉంటుంది. వీటి ధర సుమారు రూ.50 నుంచి రూ.200, రూ.300 వరకు అందుబాటులో ఉన్నాయి.

టెక్ ఫర్ యూ







ఆధ్యాత్మికం

దినదినాభివృద్ధిచెందుతున్న నగరేశ్వరాలయం



బోధన్ పట్టణంలోని పోస్టాఫీసు ప్రాంతంలోనున్న నగరేశ్వరాలయం దినదినాభివృద్ధి చెందుతుంది. ఆర్యవైశ్యులు ఏకతాటిపైకి వచ్చి ఆలయ పునర్నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఆలయం ద్వారా సేవా కార్యక్రమాలను సైతం చేపడుతుండటం విశేషం.

\- బోధన్ టౌన్

లీడర్ వాయిస్

బీసీ గురుకులాలు ఏర్పాటుచేయాలి

● రవీందర్‌యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు గురుకులాలు ఏర్పాటుచేసినట్లు బీసీలకు సైతం గురుకులాల పాఠశాలలు ఏర్పాటుచేసి బీసీల విద్యాభివృద్ధికి కృషిచేయాలి. బీసీ కార్పోరేషన్ ఏర్పాటుచేసి, బీసీలకు సబ్సిడీ రుణాలను అందజేయాలి. జనాభా ప్రతిపాదికన బీసీ రిజర్వేషన్ కల్పించాలి. బీసీ రాజ్యాధికారం కోసం బీసీ సంక్షేమ సంఘం పోరాడుతూనే ఉంటుంది. బీసీ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

\- బోధన్ టౌన్

మరమ్మతులకు వేలు.. అయినా ఆగని లీకేజీలు

- శిథిలావస్థలో కంజర్ వాటర్ ఫిల్టర్ బెడ్
- వృథాగా పోతున్న తాగునీరు
- స్వాహా పర్వంలో అధికారులు

జర దేఖో



కంజర్ వాటర్ ఫిల్టర్ బెడ్‌లో నీటిని శుద్ధి చేసే పరికరాలు.. వాల్వుల వద్ద వృథాగా పోతున్న నీరు

మోపాల్: నిజామాబాద్ నగరానికి తాగునీరు అందించే కంజర్ వాటర్ ఫిల్టర్ బెడ్ శిథిలావస్థకు చేరింది. తరచూ మరమ్మతులంటూ వేల రూపాయలు నీళ్ల ప్రాయంగా ఖర్చవుతున్నా ప్రయోజనం లేకపోతోంది. దాదాపు 130 ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ఫిల్టర్ బెడ్‌కు నేటికీ విద్యుత్ లేకుండానే నగర ప్రజల దాహార్తిని తీర్చుతోంది. మంచిప్ప చెరువు నుంచి పైప్‌లైన్ ద్వారా సరఫరా అయ్యే నీటిని ఈ ఫిల్టర్ బెడ్‌లో శుద్ధి చేస్తారు. మంచిప్ప నుంచి నగరం వరకు ఉన్న పైప్‌లైన్ పలుచోట్ల దెబ్బతిని నీరు వృథాగా పోతున్న అధికారులు శాశ్వత నివారణ చర్యలు తీసుకోవడం లేదు. తూతూ మంత్రంగా పైప్‌లైన్ మరమ్మతులు చేయించి వేలల్లో ప్రజల సొమ్ము స్వాహా చేస్తున్నారు. శిథిలమైన భవనం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతోనే సిబ్బంది నిత్యం బిక్కుబిక్కుమంటూ పనిచేస్తున్నారు. నగర ప్రజల దాహార్తిని తీర్చే ఈ ఫిల్టర్ బెడ్‌పై ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

గురుకుల పాఠశాలకు వంట సామగ్రి వచ్చేశాయ్..



ధర్మారం(బి) పాఠశాలకు చేరుకున్న కొత్త గురుకులాల వంటసామగ్రి

డిచ్‌పల్లి: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించి కొత్త గురుకులాల ఏర్పాటు జరిగిన నేపథ్యంలో అందుకు అవసరమయ్యే విద్యార్థుల వంట సామగ్రి సాంఘిక సంక్షేమ ధర్మారం(బి) బాలికల పాఠశాలకు బుధ వారం చేరుకున్నాయి. వీటిని కొత్తగా ఏర్పడిన గురుకుల పాఠశాల, కళాశా లలకు అధికారులు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా తయారు చేసిన వంటలకు హా స్టల్ విద్యార్థులకు వడ్డించేందుకనుగు ణంగా ఉండే వస్తు సామాగ్రి కూ డా పాఠశాలకు చేరుకున్నాయి. మరో రెండు రోజుల్లో కొత్త గురు కుల పాఠశాలలకు ఈసామగ్రిని చేరవేస్తామని రీజినల్ కో- ఆర్డి నేటర్ తులసీదాస్ 'ఆంధ్రజ్యోతితో చెప్పారు.

జానకంపేట శివారులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

ఎడపల్లి: జానకంపేట శివారులో డీ-50 కాలువ పక్కన రైతు ఆనంద్ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను కొందరు దుండగులు అపహరించుకుపోయారు. బుధవారం తెల్ల వారుజామున జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు.

కారుపై దాడి ఘటనలో నిందితుల అరెస్టు

ఆర్మూర్ రూరల్: మామిడిపల్లికి చెందిన సునీల్‌కుమార్ కారులో వెళ్తుండగా అడ్డగించి దాడిచేసి బంగారం ఎత్తికెళ్ళిన నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. జూన్ 30న సునీల్ తన భార్యతో కలిసి మారుతి కారులో అంకాపూర్ గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మామిడిపల్లి శివారులో కొందరు రోడ్డుకు అడ్డంగా బైకులు ఉంచి దాడికి దిగారు. కారులో ఉన్న సునీల్ భార్య ప్రియాంక ఒంటిపై ఉన్న బంగారంతో పాటు 6,000 నగదు గుంజుకుని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా బుధవారం ఆర్మూర్ పాత బస్టాండ్ వద్ద నిందితులు లకాకుల రవి, షాదుల్లా, దొండి రాజు, చిట్ల వికాస్, శ్రీకాంత్, సందీప్ ను అరెస్టు చేసి వారి వద్దనుంచి నాలుగు బైక్‌లు, ఐదు తులాల 3 గ్రాముల బంగారం, 4వేల నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

బాలికపై అత్యాచారం.. రూ.30 వేలతో 'కేసు మాఫీ'

నందిపేట్: మండలంలోని ఒక గ్రామంలో బాలిక (13)పై అత్యాచారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైస్కూల్‌లో చదివే బాలికను అదే గ్రామంలోని వివాహితుడు (30) అత్యాచారం చేశాడు. ఈ వార్త గ్రామంలో పొక్కడంతో ఓ ప్రజా ప్రతినిధి జోక్యం చేసుకుని బాధితురాలి కుటుంబానికి రూ.30 వేలు ముట్టచెప్పి కేసులేకుండా చేసినట్లు తెలిసింది. అయితే దీనిని పోలీసులు ధ్రువీకరించలేదు. మరోవైపు నిందితుడిని కఠినంగా శిక్షించాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

కొత్త ఇంటి పిట్టగోడ కూలి.. వంటమనిషి దుర్మరణం



కూలిన పిట్టగోడ.. వంట చేసే చోట పడ్డ శిథిలాలు (ఇన్‌సెట్‌లో) సాయిలు

ఖిల్లా/నిజామాబాద్ అర్బన్: రోటరీనగర్‌లో కొత్త ఇంటి గృహ ప్రవేశం సందర్భంగా వంట చేయడానికి వచ్చిన వారిపై పిట్ట గోడ కూలి పడ్డ ఘటనలో ఒకరు దుర్మరణం చెందాడు. మరొకరు తీవ్రంగా గాయడ్డారు. న్యాలకల్ రోడ్డులో కొత్త ఇంటి యజమాని వెంకటేశం బుధవారం గృహప్రవేశం చేశాడు. అతిథులకు వంట చేయడానికి పార్వతమ్మ, సాయిలు, విజయలను నియమించాడు. అన్నీ సజావుగా పూర్తయ్యాయి అనుకుంటున్న సమయంలో రెండో అంతస్తు పిట్టగోడ కూలి సాయిలు (43)పై పడటంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ గాయపడింది. ప్రేమ్ అనే కాంట్రాక్టర్ నిర్వాకమే ఇందుకు కారణమని ఆరోపిస్తున్నారు.

ఆంగ్లంలో నైపుణ్యమే కీలకం

- టీయూ ఆంగ్ల పుస్తకాల ఆవిష్కరణ సభలో వీసీ ప్రొఫెసర్ సాంబయ్య



మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ సాంబయ్య, పక్కన రిజిస్ట్రార్

డిచ్‌పల్లి: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే ఆంగ్ల భాషలో నైపుణ్యం కీలకమని తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సాంబయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన వర్సిటీ ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ సమత, డాక్టర్ రమణచారి సంపాదకత్వంలో రూపొందిన డిగ్రీ రెండో సంవత్సరం ఇంగ్లీష్ టెక్స్‌టుబుక్స్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. అకాడమిక్ కన్సల్టెంట్లు జ్యోత్స్న, స్వామీ కూడా యూనిట్లు వ్రాయడం సంతోషకరమన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని మాట్లాడుతూ ఆంగ్లం పట్ల తనకున్న ప్రత్యేక అభిమానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.


నాసిరకం చిప్స్, పసుపు కొమ్ములు



పప్పుదినుసులను తనిఖీ చేస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్: ఆహారపదార్థాల కల్తీ నిరోధానికి అధికారులు చేపట్టిన తనిఖీలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆహార కల్తీ నిరోధకశాఖ అధికారి నాగరాజు, టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు ఖానాపూర్, ముబారక్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహించారు. ఖానాపూర్‌లోని రాజేశ్ ఎంటర్‌ప్రైజెస్‌లో నాసిరకమైన, గడువు నిండిన మక్క చిప్స్‌ను అధికారులు గుర్తించి, శాంపిళ్లను ల్యాబ్‌కు పంపించారు. పాడైపోయిన మీల్ మేకర్స్‌ను నిల్వ చేసినందుకు యజమాని రమేశ్‌ధావన్‌ను హెచ్చరించారు. వైష్టవి పసుపు ఇండస్ట్రీలో నాసిరకం పసుపు కొమ్ములను గుర్తించారు. కానిస్టేబుల్స్ నవీన్, శేఖర్, కాంత్రి, ఆఫ్రోజ్ పాల్గొన్నారు.

••• ప్రాజెక్టుల సమాచారం •••



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

పొతంగల్ శివతండా విద్యార్థిని మృతి



నవీపేట: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని నునావత్ నందిని (14) బుధవారం అనారోగ్యంలో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందింది. పొతంగల్ పంచాయతీ పరిధిలోని శివతండాకు చెందిన నందిని గత శుక్రవారం అర్ధరాత్రి ఆమెను ప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. షుగర్ లెవల్ 360 వరకు పెరిగి నందిని కోమాలోకి వెళ్లిందని వైద్యులు తెలిపారు. కాగా ఆమె మృతికి మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు.

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,900
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,500
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : డీజే - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : వాసుకి 11.15, 2.15,6.15, 9.15
నటరాజ్ : నిన్నుకోరి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : దండుపాళ్యం-2 - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతంనంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : ముబారకన్ (హిందీ) - 6.15, 9.15, 11.15, 2.15.

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 : ఫిదా - 10.40, 1.30, 4.30 , 7.30, 10.30
స్క్రీన్ 2 : నిన్ను కోరి - 11.00, 1.50, 7.40
ముబారకన్ (హిందీ) - 4.30, 10.20
స్క్రీన్ 3 - గౌతమ్ నంద - 10.40, 1.40, 4.40, 7.40, 10.35

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్డీవో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఫైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ప్రయాణికుల కష్టాలు తీరేదెన్నడో ?

● ముళ్లపొదళ్ల మధ్య మరుగుదొడ్లు ● బస్సు ఎక్కే ప్రదేశంలో బురదమయం, ఇబ్బందులు పడుతున్న ప్రజలు ● పట్టించుకోని అధికారులు



ముళ్లపొదల మధ్య మరుగుదొడ్లు ఇలా..


బురదమయంగా బస్సు ఎక్కే ప్రదేశం


నందిపేట బస్టాండ్

మాక్లూర్: ప్రభుత్వం ప్రయాణికుల సౌకర్యార్థం లక్షలాది రూపాయలు వెచ్చించి బస్టాండ్‌ల నిర్మాణం చేపట్టిన ప్రజలకు మాత్రం అందుబాటులోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ప్రయాణికులు వర్షాకాల సమయంలో ఏ కిరాణాకొట్లో, చెట్లకింద నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేకాకుండా చిన్నపాటి వర్షానికి రోడ్లు బురదమయంగా మారడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే... తెలుగుదేశం పార్టీ హయాంలో 5లక్షల రూపాయల వ్యయంతో మండలానికో బస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే మాక్లూర్ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించారు. కొద్దిరోజులు ప్రయాణికులు బస్టాండ్‌కు వచ్చి బస్సులు ఎక్కేవారు. రానురాను ఆర్టీసీ బస్సులు బస్టాండ్‌లోకి కాకుండా మాక్లూర్ మండల కేంద్రంలోని కూడలి ప్రాంతంలో బస్సులు ఆపడంతో ప్రయాణికులు కూడా అక్కడి నుంచే ప్రయాణం సాగిస్తున్నారు. దీంతో రోజురోజుకు బస్టాండ్‌కు శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్‌లో సరైన బెంచీలు, కరెంటు సరఫరా, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు ఆ పక్కకు వెళ్లలేకపోతున్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అధికారులు కూడా నిబంధనలను పక్కకుతోసి కూడలి ప్రాంతంలో బస్సుల రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే పాఠశాలకు వెళ్లాలన్నా, ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నామని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం అవస్థలకు గురవుతున్నారు. కూడలి ప్రాంతంలో బస్సు ఎక్కే ప్రదేశం కూడా బురదమయం కావడంతో చెప్పులు చేతపట్టుకొని బస్సు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన బస్టాండ్ చెత్తా చెదారం, ముళ్లపొదళ్ల మధ్యలో నిండి బిచ్చగాళ్లకు నిలయంగా మారింది. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బస్టాండ్‌కు మరమ్మతులు చేపట్టండి..



బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో తాము తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నాము. వానకాలం వచ్చిందంటే చాలు ఏ చెట్టుచాటున నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం మాత్రం దక్కడంలేదు. వెంటనే బస్టాండ్‌కు మరమ్మతులు చేయాలి.

- శ్రీనివాస్‌రావు, మండలవాసి, మాక్లూర్

వానాకాలం వచ్చిందంటే ఇబ్బందులే..



బస్టాండ్ నిరుపయోగంగా మారడంతో వానాకాలం వచ్చిందంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. కూడళి ప్రాంతం నుంచి బస్సు ఎక్కాలంటే బురదమయంగా మారింది. బస్టాండ్‌ను త్వరలో వినియోగంలోకి తీసుకువస్తే ప్రయాణికులకు సమస్య తీరుతుంది.

- తిర్మల్‌రావు, మండల వాసి, మాక్లూర్

ఇంటర్వ్యూ

వారం రోజుల్లో లక్ష్యం పూర్తి చేస్తాం...



సక్రియనాయక్, ఎంపీడీవో, మాక్లూర్

ఆంధ్రజ్యోతి: మూడో విడత హరిత హారంలో మండల లక్ష్యం ఎంత?

ఎంపీడీవో: మండలంలో 22 గ్రామ పంచాయతీలకు గాను ఒక్కో గ్రామ పంచాయతీకి 40వేల మొక్కల చొప్పున 8లక్షల 80వేల మొక్కలు లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎంత శాతం పూర్తి చేశారు?

ఎంపీడీవో: ఇంతవరకు 80 శాతం సుమారు 6లక్షల పైచిలుకు మొక్కలను నాటడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: మిగతా మొక్కలను ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు?

ఎంపీడీవో: వారం రోజుల్లో మొక్కలను నాటడం పూర్తి చేస్తాం.

ఆంధ్రజ్యోతి: మొక్కలు ఎక్కడి నుంచి తెప్పిస్తున్నారు?

ఎంపీడీవో: ఈజీఎస్, అటవీశాఖ నర్సరీల నుంచి మొక్కలను తెప్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మొక్కల సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంపీడీవో: మొక్కల సంరక్షణకు కంచె, నీటి నిలువ గుంటల తవ్వకాలను ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నర్సరీలో ఎలాంటి మొక్కలు అందుబాటులో ఉన్నాయి?

ఎంపీడీవో: నర్సరీలో పూలమొక్కలు, పండ్ల మొక్కలతో పాటు వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: మొక్కలను ఎక్కడెక్కడ నాటుతున్నారు?

ఎంపీడీవో: ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో పాటు రైతుల భూముల్లో, రోడ్లకు ఇరువైపులా, అటవీ ప్రాంతంలో మొక్కలను నాటుతున్నాం.

-మాక్లూర్

లెన్స్ స్టోరీ

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



మాక్లూర్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో ప్రజలు అటువైపు వెళ్లేందుకు జంకుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మున్సిపల్ కాంప్లెక్స్ మడిగెలకు ఓపెన్ టెండర్ వేయాలి

ఆర్మూర్ రూరల్: తక్కువ అద్దెతో గత ముప్పై ఏళ్లగా కొనసాగుతున్న మున్సిపల్ కాంప్లెక్స్ మడిగెల ఓపెన్ టెండర్ వేయాలని టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి అన్నారు. ఆర్మూర్‌లో బుధవారం కాంగ్రెస్, బీజేపీఫ్లోర్ లీడర్లు మహమూద్‌అలీ,ద్యాగఉదయ్‌తో కలిసి సమావేశంలో మాట్లాడుతూ ఓపెన్ టెండర్‌ల వలన మున్సిపల్‌కు ఆదాయం పెరుగుతుందన్నారు.ఓపెన్‌టెండర్ వేయాలని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడినప్పటికి కాంప్లెక్స్ మడిగెలకు 33 శాతం పెం చాలని,లేనిపక్షంలో రెవెన్యూరిపోర్ట్ తీసుకోవాలని లేదా ఓపెన్ టెండర్ వేయాలని ఎజెండా అంశంలో పొందు పర్చడం సరైంది కాదన్నారు. ఓపెన్ టెండర్ వేసి మున్సిపల్‌కు ఆదాయం పెంచాలనిడి మాండ్ చేశారు. మున్సిపల్‌లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు.

మచ్చర్లలో గ్రామ దేవతా మూర్తులకు జలాభిషేకం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మచ్చర్ల గ్రామంలో బుధవారం వీడీసీ ఆధ్వర్యంలో దేవతామూర్తులకు జలాభిషేకం, కప్పతల్లి కార్యక్రమం నిర్వహించారు. వన్నెల్ (కె) శివారులోని గోదావరి తీరంనుండి గంగా జలాన్ని తీసుకువచ్చి గ్రామంలోని వివిధ దేవాలయాల్లో దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వ హించారు. ఈసందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురియాలని భగవంతుని ప్రా ర్థిస్తు కప్పతల్లిని గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లెల గంగారాం, వీడీసీ చైర్మన్ గొల్ల నర్సయ్య, కోశాధికారి బక్కన్న, సాయిరెడ్డి, వెల్మ గంగారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ ఎత్తివేత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

● ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కె. గంగాధర్



నందిపేట్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐకేఎంఎస్, పీవోడబ్ల్యు నాయకులు



ఆర్మూర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐఎంఎల్ నాయకులు

నందిపేట్ : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ ఎత్తివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కె. గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం నందిపేట్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ పాలన పెద్దలకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా ఉందన్నారు. పెద్దనోట్ల రద్దుతో ప్రజలు ఇప్పడికి ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, నగదు దొరకకగా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కోన్నారు. సిలిండర్‌పై సబ్సిడి ఎత్తివేస్తే పేద ప్రజలు రోడ్డున పడడం ఖాయమని గంగాధర్ అన్నారు. పేదలపై భారాన్ని తగ్గించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో పీవోడబ్ల్యు నాయకులు రాందాస్, కిరణ్, షైమూద్, రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఆర్మూర్ అర్బన్ : వంటగ్యాస్ సబ్సిడీ రద్దు చేసే ఆలోచనకు నిరసనగా సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్ పాతబస్టాండ్ సమీపంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి సబ్ డివిజన్ కార్యదర్శి యం. ముత్తెన్న మాట్లాడుతూ ప్రదాన మంత్రి నరేంద్ర మోది వంటగ్యాస్ రాయితీని ఎత్తివేసేందుకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలలో నిత్యవసర సరుకుల ధరలు నియంత్రిస్తానని ప్రకటించి ప్రస్తుతం గ్యాస్ రాయితి ఎత్తివేయడం దారుణమన్నారు. బిజెపి ప్రభుత్వం పేద ప్రజలను విస్మరించి కార్పొరేట్ ప్రయోజనాలకు పాల్పడుతుందన్నారు. వెంటనే గ్యాస్ రాయితి ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ప్రదాన కార్యదర్శి దాసు, సూర్యశివాజి, పిడియస్‌యు జిల్లా ప్రదాన కార్యదర్శి సుమన్, దుర్గాప్రసాద్, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

ఉమ్మెడ గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలని ఎమ్మెల్యేకి వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వీడీసీ సభ్యులు

నంది పేట్ : మండలంలోని ఉమ్మెడ గ్రామ పంచాయతిలోనే మాయాపూర్‌ను కొనసాగించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 30 సంవత్సరాల క్రితం శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్‌లో ముంపుకు గురైందని ఆ సమయంలో గ్రామస్థులు మాయాపూర్‌లో ఇళ్లు కట్టుకున్నామని పేర్కొన్నారు. కావునా మాయాపూర్‌ను ఉమ్మెడ గ్రామ పంచాయతీ పరిధిలోనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సాయిరెడ్డి, మురళి, ముత్యం, హన్మండ్లు, ముత్తెన్న, నడ్పిభోజన్న, భోజన్న, పెద్దన్న, తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో ఆరోగ్య సమస్యలు

భీమ్‌గల్: మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని భీమ్‌గల్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ అన్నారు. భీమ్‌గల్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు అనే అంశంపై సమావేశం జరిగింది. ఈ ప్రోగ్రాంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బత్తుల శ్రీనివాస్, బోధనా సిబ్బంది రవీ, రఘునందన్,ఉన్నారు.

హలో..హలో.. నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్‌ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ	నూత్‌పల్లి 9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ	9959558287				

రోడ్డుపై కంకర పోశారు.. బీటీ వేయడం మరిచారు..

వేల్పూర్:మంలంలోని అంక్సాపూర్ గ్రామ సమీపంలో సంత మల్లన్న గుట్ట ఆలయంకు వెళ్ళె రోడ్డులో నిర్మించిన రైల్వేబ్రిడ్జి వద్ద రోడ్డుకు ఇరువైపుల కంకర రాళ్లు పోసి బీటీ వేయడం మరిచారు. దీంతో వాహనదారులు, ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దపల్లి, నిజామాబాద్ రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా ఈ బ్రిడ్జిని రైల్వేశాఖ అధికారులు నిర్మించారు. బ్రిడ్జికి ఇరువైపుల సుమారు వందమీటర్ల పోడవున రోడ్డు పై కంకర రాళ్లతో రోడ్డును వేశారు.కంకర రోడ్డుపై వెళ్తున్న వాహనాల టైర్లు దెబ్బ తింటున్నాయని, కాలినడకకు కూడ ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు, ప్రజుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన తక్షణమే రోడ్డుపై బీటీ నిర్మించి ప్రయాణికులకు సౌకర్యంగా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని తహసీల్దార్‌కు వినతి

భీమ్‌గల్: కేంద్ర ప్రభుత్వం సామాన్యుల పై భారం మోపేవిధంగా పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బుధవారం భీమ్‌గల్ తహసీల్దాకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను ప్రపంచ బ్యాంక్ నిబంధలన మేరకు ఎత్తివేసి నెలనెలకు ధరలను పెంచేస్తోందని వినతి పత్రంలో పేర్కొన్నారు. సబ్సిడీలను కొనసాగిస్తూ ప్రతి నెల నాలుగు రూపాయల చొప్పున పెంచేందుకు సిద్ధమైన ధరలను ఉపసంహరించుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. . తహసీల్దార్‌ను కలిసిన వారిలో ఏఐకేఎంఎస్ నాయకులు రాజేశ్వర్, నడ్పి నర్సయ్య, అశోక్, లింబాద్రి, తదితరులున్నారు.

'ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకోవాలి'

వేల్పూర్: ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకోవాలని, ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య సదుపాయలు అందుబాటులో ఉన్నాయని వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అశోక్ అన్నారు. బుధవారం వేల్పూర్‌లో పీహెచ్‌సీలో ప్రసవాలు చేసుకున్న కొత్తపల్లి (ఎన్) గ్రామానికి చెందిన మార బొయిన ప్రియాంక కు ప్రభుత్వం మంజూరు చేసిన కేసీఆర్ కిట్టును అందజేశారు.కార్యక్రమంలో సూపర్ వైజర్లు ప్రభాకర్, నిరీక్షణ,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు'

ఆర్మూర్ రూరల్ : వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు ముందస్తుగా చర్యలు తీసుకుంటే పంటలను చీడ పీడల నుంచి కాపాడుకోవచ్చని పోలాస వ్యవ సాయ కళాశాల విద్యార్థులు సూచించారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో బుధ వారం వ్యవసాయ కృషి అనుభవ కార్యక్ర మంలో భాగంగా రైతులు వరినాట్లు వేసే ప్రాంతాల్లో వ్యవసాయ విద్యార్థులు నారుమడిలో విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. పొలంలో నాట్లువేసే ముందు నారుమడిలోని నారుని క్లోరిఫైరిఫైడ్ 200 మిల్లీ లీటర్లను నీటిలో కలుపుకుని అందులో నారుని సుమారు 12 గంటలతో పాటు ఉంచిన తర్వాత నాటుకుంటే కాండం తొలుచు పరుగు సోకకుండా నివారించవచ్చని వారన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థులు పొలాల్లో రైతులను కలిసి ఈ ప్రయోగాన్ని వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు మహేష్, నాగరాజు, భీమ్‌రావ్,అల్మాస్ పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



సీఎం సభ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



మంత్రికి వినతి పత్రాన్ని అందజేస్తున్నరైతులు

మెండోరా: శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవనం పథకానికి శంకుస్థాపన చేసేందుకు వస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్రభారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావ్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, దేవాదాయ శాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలతో కలిసి బుధవారం ఎస్సారెస్పీవరద కాలువను పరిశీలించారు. ఈ నెల 10న తేదీనా ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తుండటంతో ఫైలాన్ ఏర్పాటు బహిరంగ సభ సభాస్థలాన్ని, హెడ్ ప్యాడ్‌ని వాహనాల పార్కింగ్ తదితర అంశాల గురించి అధికారులతో చర్చించి, దిశా నిర్ధేశం చేశారు. ఫైలాన్‌ను భారీ ఎత్తులో నిర్మించి అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. సీఎం పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్ విధానం ద్వారా నీటిని మళ్లించే విధానంలో ఎస్సారెస్పీ చివరి భాగం కావడంతో పంప్ హౌస్ నిర్మాణం తదితర వాటి గురించి ఈయస్‌సీ మురళీధర్ ప్రాజెక్టు ఎస్‌ఈ శ్రీనివాస్ రెడ్డిలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీంధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, కమీషనర్ కార్తికేయ, ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్, ఎంపీపీ ఆర్గుల రాధ, తెరాస మండల అధ్యక్షుడు సామ వెంకట్ రెడ్డి, నాగంపేట్ శేఖర్, తెరాస నాయకులు సంపంగి సతీష్, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీ కాలువకు నీటి విడుదల చేయాలని మంత్రికి వినతి పత్రం ఇచ్చిన రైతులు

మెండోరా: ఎస్సారెస్పీకి సీఎం కేసీఆర్ పర్యటన కార్యక్రమాలను పరిశీలించడానికి వచ్చిన భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావుకు మెండోరా, బాల్కొండ, ముప్కాల్ మండలాల గ్రామాల రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. రైతులు మంత్రి ఎదుట లక్ష్మీ లిఫ్ట్ నుంచి లక్ష్మీ కాలువకు నీటి విడుదల చేస్తే వేంపల్లి లిఫ్ట్, హన్మంత్ రెడ్డి లిఫ్ట్‌లకు నీరు చేరి 80 గ్రామాల ప్రజలకు సాగు, తాగు నీరు, నీటి సమస్య లేకుండా ఉంటుందని, మొక్కజొన్న పంట చివరి దశలో ఉందని లక్ష్మీ కాలువ నీళ్లు రాకుంటే ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు మంత్రి ఎదుట గోడు చెప్పుకున్నారు. మంత్రి హరీష్ రావ్ స్పందిస్తూ ఇలాంటి అసౌకర్యాలును తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దాని కోసమే సీఎం కేసీఆర్ రివర్స్ పంపింగ్ పనులను ప్రారంభించడానికి వస్తున్నారని రైతులకు సమస్యలుండవని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎలేటి శ్రీనివాస్, బోజేందర్, నాగంపేట్ ముత్తెన్న, పెద్ద నడపన్న తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి : సుధారాణి



అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

వేల్పూర్: బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనదని ఐసీడీఎస్ భీమ్‌గల్ ప్రాజెక్టు సీడీపీవో సుదారాణి అన్నారు. తల్లి పాలు వారోత్సవాలలో భాగంగా పచ్చల నడ్కుడ గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల పై తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీవో సుధారాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు తాగించాలన్నారు. తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన పోషకాలు ఉంటాయన్నారు. పిల్లలకు ఎలాంటి వ్యాధులు రాకుండా వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితి లో తల్లిపాలు నవజాత శిశువులకు అమృతంతో సమానమన్నారు. తల్లిపాలను బిడ్డకు బాధ్యతగా పట్టించాలని అందుకు తల్లులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత పై ఐసీడీఎస్ సూపర్ వైజర్ నీరజ తల్లులకు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల పద్మసంతోష్, సూపర్ వైజర్ నీరజ, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

'నిరుపేద కుటుంబాలకు కల్యాణలక్ష్మీ పథకం వరంలాంటిది'

కమ్మర్‌పల్లి: నిరుపేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మీ పథకం వరంలాంటదని పేదకుటుంబాలల్లో తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లిచేయడం భారం కాకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని నిరుపేద కుంటంబలకు అందజేస్తున్నారని కమ్మర్‌పల్లి ఎంపీపీ మలావత్ కౌసల్య ప్రకాష్ అన్నారు. బుధవారం మానాల గ్రామాలో కల్యాణలక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కులను టీఆర్ఎస్ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌యాదవ్‌తో కలిసి పంపిని చేశారు. ఈ సందర్భంగా మానాల గ్రామంతో పాటు గ్రామ పరిదిలోని గిరిజన తండాలకు చెందిన 24 మందికి కల్యాణలక్ష్మీ, వివిధ కారణాలతో ఆనారోగ్యం పాలై ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున్న 14 మంది బాధిత కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిసరి తుకారాం, వైస్ ఎంపీపీ రాజారాం, టీఆర్ఎస్ మండల నాయకులు బోడ దేవేందర్, కొత్తపల్లి రఘు, నరేష్ నాయక్, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి '

ఆర్మూర్ అర్బన్ : కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తానని ప్రకటించి రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని మెమోరాండంలో పేర్కొన్నారు. వినతి ప్రతం అందజేసిన వారిలో పీడీఎస్‌యూ ఆర్మూర్ డివిజన్ నాయకులు రాజేందర్, శివ, అఖిల్, ప్రశాంత్, బద్రి, సాయి, రంజిత్, రామకృష్ణ పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలో లెదర్ పార్క్ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ బీజేపీ దళితమోర్చ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల శివారాజ్, బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి నల్లరాజరాం, పట్టణ అధ్యక్షుడు పింజ నారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, ప్రదాన కార్యదరిక్శ ఆకుల రాజు, పూజ నరేందర్, ఉపాధ్యక్షుడు భూసం ప్రతాప్, ఆకుల పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

వేల్పూర్: మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులు గ్రామ దేవత మూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. అంతకు ముందు దేవాలయాల్లో సప్తభజన, మహిళలు ప్రత్యేక పూజ ప్రార్ధనలు చేశారు. గ్రామంలోని మహిళలు బోనాలతో , బిందెల్లో నీళ్లను ఎత్తుకొని వలగొడుగు ద్వారా గ్రామదేవత ఆలయాల వద్దకు వెళ్తూ దేవతా మూర్తులకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల పద్మసంతోస్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లరమేష్; ఎంపీటీసీలు దూరాజ్‌రవి, బైరి రవి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

వంట గది నిర్మాణం కోసం భూమిపూజ

ఏర్గట్ల: మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వంట గది నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి దేవి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల పూర్ణానందం మాట్లాడుతూ పాఠశాలలో వంట గది లేని విషయాన్ని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా దాని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎమ్మార్‌జీఎస్ నిధుల నుంచి రూ. 2 లక్షలు మంజూరు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు తుమ్మల ప్రభాకర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, దొర మోహన్ పాల్గొన్నారు.

లక్కంపల్లి సెజ్‌లో హరితహారం పరిశీలన

నంది పేట్: మండలంలోని లక్కంపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ ఆధారిత పరిశ్రమ (సెజ్)లో కొనసాగుతున్న హరిత హారం పథకాన్ని బుధవారం ఈజీఎస్ పీడి వెంకటేశ్వర్లు, డీఎస్‌వో ప్రసాద్‌లు పరిశీలించారు. గుంతలు తవ్వి అధికారులు స్వయంగా మొక్కలు నాటారు. అనంతరం మొక్కల వివరాలను తెలుసుకున్నారు. పండ్లు, టేకు మొక్కలు నాటాలని సూచించారు. జామ, ఉసిరి, మామిడి, పూల మొక్కలు విరివిగా ఉన్నట్లు అధికారులు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో భూగర్భజల వనరుల అధికారి జగన్నాథరావ్, మైన్స్ ఏడీ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి మోహన్‌రెడ్డి, ఎంపీడీవో నాగవర్దన్, ఇన్‌చార్జి తహసీల్దార్ సుదర్శన్, వివిధ శాఖల అధికారులు ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

పంట నష్టంపై వెంటనే సర్వే నిర్వహించాలి : కాంగ్రెస్ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న కన్నె సురేందర్

భీమ్‌గల్ : ప్రస్తుత సీజన్‌లో వర్షాలు లేక పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే పంట నష్టంపై సర్వే నిర్వహించాలని భీమ్‌గల్ మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం భీమ్‌గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నె సురేందర్ విలేకరులతో మాట్లాడారు. బ్యాంకుల్లో రైతులకు రుణాలు ఇచ్చిన సందర్భంగా ప్రీమి యం వసూలు చేస్తున్నప్పటికి ఇప్పటి వరకు ఎవ్వరికి నష్ట పరిహారం ఇచ్చిన దాఖలాలు లేద న్నారు. గత ప్రభుత్వం ప్రీమియం వసూలు చే యకుండానే నష్టపరిహారం ఇచ్చారన్నారు. ఇప్ప టికే వేసిన పంటలో సగం ఎండిపోయినా ప్రభుత్వం కనీసం సర్వే నిర్వహించకపోవడం రైతులకు బాధలకు గురి చేయడం మని వారిని ఆదుకోవాలని అంటునే బాధలకు గురి చేయడం శోచ నీయమన్నారు.వీరితో పాటు యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు బోదిరె స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్; ముస్తావీర్, తదితరులున్నారు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..




లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99


హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)
సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా ఆహారం ఉన్నోళ్లు - 30
అనారోగ్య కారణంగా ఆహారం తీసుకోలేని వారు - 50
సమయానికి అన్నం తినని వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్



వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!

మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!

వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?

మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!

వీరేందర్ : !!!!!!!!!!

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ....
2. లఅస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G


BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

గొర్రెల కొనుగోళ్లలో

అధికారులు, దళారులదే హవా..

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లాలో గొర్ల, కుర్మలకు గొర్రెల పంపిణీ పథకం ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. అధికారులు, దళారులు ఆడిందే ఆటగా మారుతోంది. రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చుకునేందుకు పెద్ద ఎత్తున గొర్రెలను కొనుగోలు చేస్తున్నా లబ్ధిదారులు మాత్రం వాటిని ఒక్కరే ఉంచుకోవడం లేదు. వాటిని కాసే వారు లేక తన దగ్గరి వారికి కొన్ని ఇస్తున్నారు. మిగతా వాటిని వారు ఉంచుకుంటున్నారు. వారికి రాగానే మళ్లీ తీసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొనుగోలుకు వెళ్లే అధికారులు దళారులతో కలిసి కొన్నిసార్లు కమీషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం చెల్లింపుల్లో పారదర్శకత ఉండేందుకు థర్డ్‌పార్టీని కూడా కలెక్టర్ నియమించారు. ఆ నివేదిక ఆధారంగా పాలనపరమైన కారణాల పేరుతో ప్రభుత్వానికి పశుసంవర్ధక శాఖ జేడీని సరెండర్ చేశారు. ఆయనపై మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నిజామాబాద్ జిల్లాలో ఏ గ్రేడ్ కింద ఈ సంవత్సరం 9,631 యూనిట్లకు గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం జిల్లాలో గొర్రెలను పంపిణీ చేసేందుకు కొనుగోలు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లాను ఎంపిక చేసింది. ఆ జిల్లాలోని 12 మండలాల్లో గొర్రెలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆరు నెలల నుంచి 36 నెలల్లోపు ఉన్న గొర్రెలను కొనుగోలు చేయాలని పేర్కొంది. ఈ గొర్రెలు కనీసం 25 కిలోలు ఉండే విధంగా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. మగ గొర్రె మాత్రం 30 కిలోలు ఉండాలని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 5,600 మంది లబ్ధిదారులు తమ వాటా ధనాన్ని డీడీల రూపంలో పశుసంవర్ధక శాఖకు అందించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,468 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. ఈ గొర్రెలకు సరాసరి ఆడగొర్రెకు 5200 రూపాయలు, మగ గొర్రెకు 7వేల రూపాయల సగటున వెచ్చించాలని నిబంధనల్లో పేర్కొన్నారు. కానీ కొనుగోళ్లలో మాత్రం ఈ నిబంధనలు పాటించడం లేదు. గొర్రెలు దొరికిన విధంగానే వారు కొనుగోలు చేస్తున్నారు. తమకు కేటాయించిన మండలాల్లో వెళ్లి బేరం చేస్తున్నారు. ఆ గొర్రెలను ఖరీదు చేసి జిల్లాకు పంపిస్తున్నారు. ఈ గొర్రెల్లో కొన్ని నిర్ణయించిన ప్రమాణంలో లేవని లబ్ధిదారులు వాపోతున్నారు. జిల్లాలోని 27 మండలాల్లోని మొదట ఒక్కొక్క మండలంలోని మూడు గ్రామాల్లో ఈ గొర్రెలను పంపిణీ చేస్తున్నారు. ఆ పిదప మరికొన్ని గ్రామాల్లో పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నారు. జిల్లాకు తీసుకువస్తున్న ఈ గొర్రెల్లో పొట్టేళ్లు కొన్ని వయస్సు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా దొరకకపోవడంతో చిన్నవాటిని సంవత్సరంలోపు ఉన్న వాటిని ఖరీదు చేసి తీసుకువస్తున్నారు. వీటితో పాటు అనంతపూర్‌లో ఒకేసారి భారీగా గొర్రెలు కొనుగోలు చేస్తుండటంతో మధ్యవర్తుల ప్రమేయం బాగా పెరిగింది. జిల్లాలో గొర్రెల అమ్మకాల్లో చేయితిరిగిన వారు కూడా అక్కడికి వెళ్లి ముందస్తుగానే కొనుగోలు చేస్తూ రేట్లు పెంచుతున్నట్లు సమాచారం. వారు చెప్పిన రేటుకే కొనే విధంగా మధ్యవర్తులు చూస్తున్నారు. తమకు సహకరించిన అధికారులకు ఎంతో కొంతో ముట్టచెపుతున్నట్లు తెలుస్తోంది. ఈ కొనుగోళ్లలో గొర్రెల పెంపకందారుల నాయకులు కూడా కొంతమంది సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతీ మండలం పరిధిలోని కొంతమంది ఈ కొనుగోళ్లలో ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతీ యూనిట్‌లో కాకుండా కొన్నింట్లో ఎంతో కొంత తమకు వచ్చే విధంగా చూసుకుంటున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని కూడా ఇంటలిజెన్స్ శాఖ అధికారులు కూడా ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది. అనంతపూర్‌లో కొనుగోళ్లను పరిశీలించిన అధికారులు సైతం థర్డ్‌పార్టీని పంపించారు. కొనుగోలు వివరాలను సేకరించారు. కొనుగోలుకు వెళ్లే అధికారుల్లో కొంతమంది, అక్కడికి పరిశీలనకు వెళ్లిన గ్రామకార్యదర్శులు కొంతమంది ఈ మాముళ్ల వ్యవహారంలో మిలాకత్ అయినట్లు తెలుస్తోంది. వీటిని సరిగ్గా పర్యవేక్షించనందుకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎల్లన్నను కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఇంకా ఏ నిర్ణయాన్ని తీసుకోలేదు. గొర్రెలను గొల్ల, కుర్మల లబ్ధిదారులకు ఒక నిర్ణయానికి అనుగుణంగా పంపిణీ జరగడం లేదు. గ్రామంలో వంద మంది లబ్ధిదారులు ఉంటే వారిలో ఇద్దరికో ముగ్గురికో అందిస్తున్నారు. మిగతా వారికి దశల వారీగా అందిస్తామని అధికారులు చెబుతున్నారు. గ్రామంలోకి వచ్చిన గొర్రెలను తీసుకున్న లబ్ధిదారులు అన్ని ఒక్కరే దగ్గర ఉంచుకోవడం లేదు. తమ బంధువులకు కొన్నింటిని ఇస్తున్నారు. గ్రామాల్లో గొర్రెలు మేసేందుకు భూములు లేకపోవడం, కాసేందుకు మనుషులు దొరకకపోవడంతో వీటిని పక్కవారికి ఇస్తున్నారు. కొంతమంది మాత్రం మేసేందుకు భూములు ఉండటంతో తమవద్దనే ఉంచుకుంటున్నారు. గొర్రెలు నిర్ణీత ప్రమాణంలో రావడం లేదని ఎక్కువ మంది లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పోతులను చిన్నవాటిని కొనడం వల్ల ఉపయోగం లేదని వారు అంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 9 నెలల్లో ఈ గొర్రెలను మొదటి విడతలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందించనున్నారు. మొదట అనంతపూర్‌కు పశుసంవర్ధక శాఖ ఏడీ గానీ, పశువైద్యులు, ఎంపీడీవో, తహసీల్దార్లు వెళ్లేవారు. ప్రస్తుతం పని ఒత్తిడి వల్ల పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు పారావెటర్నరీ సిబ్బంది వెళ్తున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నుంచి మాత్రం ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఎక్కువగా వెళ్లడం లేదు. వారి స్థానంలో ఆర్ఐలను కానీ, గ్రామస్థాయి కార్యదర్శులను కానీ పంపిస్తున్నారు. దీనివల్ల అక్కడ కొనుగోళ్లు ఇష్టారాజ్యంగా జరిగి ప్రతీ యూనిట్‌కు 10వేల వరకు మాముళ్లు ముడుతున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాకు వచ్చిన గొర్రెల యూనిట్లలోని కొన్నింటిని ప్రభుత్వం నియమించిన ప్రత్యేక బృందం అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. వీరి నివేదిక ఆధారంగా ప్రభుత్వం కూడా కొనుగోళ్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లబ్ధిదారులు మాత్రం తమకు నాణ్యమైన గొర్రెలను అందించాలని కోరుతున్నారు. గొల్ల, కుర్మల సహకార సంఘాల్లో 18 సంవత్సరాలు నిండిన వారికే అవకాశం ఇవ్వాలి. సంఘాల్లోని కొంతమంది నాయకులు 14 నుంచి 18లోపు ఉన్న వారిని కూడా కొన్నిచోట్ల వయస్సు ఎక్కువగా చూపెట్టి సభ్యులను చేసినట్లు తెలుస్తోంది. గొర్రెలు మంచివి రాకున్నా సహకార సంఘాల నేతలు, అధికారులు చెప్పే విషయాలను నమ్మి ఎవరూ నిలదీసేందుకు రావడం లేదు. ప్రభుత్వ సబ్సిడీ 75 శాతం ఉండటం వల్ల వచ్చిందే చాలు అన్న విధంగా వారు వ్యవహరిస్తున్నారు. కొన్నిచోట్ల లబ్ధిదారులను ప్రశ్నిస్తే ఎక్కడా తీసుకోవడం లేదని వారే ఎదురు ప్రశ్నిస్తున్నారు. అందరి సహకారంతోనే ఈ వ్యవహారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



నిబంధనలకు అనుగుణంగానే గొర్రెల పంపిణీ..

జిల్లాలో మాత్రం నిబంధనలకు అనుగుణంగా గొర్రెలను గొల్ల, కుర్మల లబ్ధిదారులకు అందిస్తున్నామని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ బాలిక్ అహ్మద్ తెలిపారు. నాణ్యత పాటించకుండా కొనుగోలు చేసిన గొర్రెలు ఏమి లేవని ఆయన తెలిపారు. ఆరు నెలల నుంచి 36 నెలలోపు వయస్సు ఉన్న గొర్రెలను మాత్రమే కొనుగోలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అవకతవకలకు అవకాశం లేకుండా కొనుగోలు చేస్తున్నామని ఆయన వివరించారు.

రుణం గోరంత.. నిబంధనలు కొండంత!

◆ ఐకేపీ ద్వారా సెల్‌ఫోన్, సైకిల్ రుణాల మాట ఉత్తదే ◆ సవాలక్ష షరతులతో అందకుండా పోతున్న రుణాలు

బోధన్‌టౌన్: ఇచ్చే రుణం గోరంత.. కానీ ఆ రుణం పొందాలంటే కొండంత నిబంధనలు విధించారు.. ఇంతకు ఏంటీ ఈ రుణాల గొడవ అనుకుంటున్నారా.? ఐకేపీ ఆధ్వర్యంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళా సభ్యులకు స్మార్ట్‌ఫోన్లు, సైకిళ్లు, గేదెలు, కిరాణ దుకాణం నూతనంగా ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు ఇస్తామని ఊదరగొడుతున్న అధికారులు ఆచరణలో అమలు చేయడం లేదు. సీఏలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ అంశాలపై గ్రామాలలో విస్తృతప్రచారం చేయాలని అధికారులు చెబుతున్నా సీఏలు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏ పథకం గురించి కూడా పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన కల్పించిన పాపానపోవడం లేదు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి తమవంతు పాత్ర పోషించాల్సిన సీఏలు విధుల పట్ల పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. ఈ పథకాలపై అధికారులు సమావేశాల్లో చెప్పిన మాటలు విని కాగితాలకే పరిమితం చేస్తున్నారు. పొదుపు సంఘసభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి లబ్ధిచేకూరే పథకాలపై క్లుప్తంగా వివరించాల్సిన సిబ్బంది బాధ్యతలను విస్మరించినట్లు వ్యవహరించడం కొసమెరుపు. ఇదిలా ఉండగా ఇచ్చే కొద్దిపాటి రుణానికి లేనిపోని నిబంధనలు విధించడంతో రుణాలు తీసుకునేందుకు సైతం పొదుపు సంఘాల సభ్యులు వెనుకడుగు వేస్తున్నారు. గ్రామంలో ఉన్న అన్ని సంఘాలు పూర్తిస్థాయిలో స్త్రీనిధి రుణాలు చెల్లిస్తేనే ఇచ్చే కొద్దిపాటి రుణాలను ఇస్తామని కచ్చితమైన నిబంధనలు విధిస్తుండటంతో మీ రుణాలకు దండం అంటూ పొదుపు సంఘాల సభ్యులు తప్పుకుంటున్నారు. ఇలా పథకాలు నీరుగారుతుంటే ఫలితమేంటో అధికారులే చెప్పాలి.

రెండువేల దరఖాస్తులు..

బోధన్ డివిజన్ పరిధిలో సెల్‌ఫోన్, సైకిళ్ల కొనుగోలు కోసం మొత్తం రెండు వేల మంది వరకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా వీరిలో సగం మందికి మాత్రమే రుణాలు మంజూరయ్యాయని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. కానీ అవి లబ్ధిదారులకు అందాయా లేదా అన్నది కూడా సందేహంగా మారుతోంది. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడంతో పథకాలపై అవగాహన లోపం ఏర్పడుతుందని చెప్పవచ్చు. సీఏలు విధులను మరిచి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్న విమర్శలూ ఉన్నాయి. ఓ వైపు అధికారులు మరో వైపు సీఏల వైఖరితో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండాపోతున్నాయి.

బోధన్‌లో నిల్..

బోధన్ పట్టణ పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో రుణాలు అందించిన దాఖలాలు లేవు. ఒక్క సభ్యురాలికి సైతం రుణం అందించలేదని అధికారులు చెప్పడం విశేషం. అంటే ఈ లెక్క అధికారులు ఎంత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పథకాలపై విస్తృతప్రచారం చేయడంలో అధికారులు, సిబ్బంది అలసత్వాన్ని ప్రదర్శిస్తు విఫలమవుతున్నారని చెప్పడానికే ఇదే నిదర్శనం.

కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు

● నిజామాబాద్ జిల్లాలోని టీఆర్ఎస్ క్యాడర్‌లో పెరుగుతున్న ఉత్సాహం ● కారెక్కుతున్న పలు పార్టీల నేతలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్	రాజా డీలక్స్ - కరీంనగర్	నటరాజ్ - హుస్నాబాద్	నవరంగ్ - గద్వాల్
శ్రీదేవి - నిజామాబాద్	తిరుమల ఎ/సి - నిర్మల్	పరమేశ్వర - కొత్తగూడెం	రామకృష్ణ - వరంగల్
నటరాజ్ - ఆదిలాబాద్	రంగ ఎ/సి - వనపర్తి	సితారా - సంగారెడ్డి	రాఘవ - మిర్యాలగూడ
కిన్నెరసాని - ఖమ్మం	సాయిబాలాజీ - సత్తుపల్లి	వాసవి ఎ/సి - మధిర	

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 6.15PM	Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 5.10PM
ASIAN ఉప్పల్ 4.40PM	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 2.20PM
PVR కూకట్‌పల్లి 10.30PM	Cinépolis ATTAPUR 4.55PM GLOBAL CINEMAS

రేపే బ్రహ్మాండమైన విడుదల



చిన్మయానంద ఫిలింస్, త్రూ పిఆర్‌కె ఫిలింస్ రిలీజ్ - 9154578901

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

PRASADS, PVR, PVR, PVR, PVR, INOX, INOX, Cinemas AMEERPET, Cinemas SHAMEERPET, Cinépolis, Cinépolis, Cinépolis, TIVOLI, Cine Planet, ASIAN, ASIAN, ASIAN, ASIAN RADHIKA, ASIAN SHIVA GANGA, Cinetown, ASIAN SHAH SHAHENSHAH, ASIAN, GEETHA ASIAN, SVC

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	??? - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్


రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ - కోదాడ

మరియు మీ అభిమాన థియేటర్లలో | N CINEMAS 9000181796



వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

2 లక్షల 50 వేల మొక్కలు నాటడమే లక్ష్యం



శ్రీనివాస్, ఎంపీడీవో, మోర్తాడ్

ఆంధ్రజ్యోతి: మండలంలో తెలంగాణ హరితహారం కింద లక్ష్యం ఎంత పూర్తి చేశారు. ?

ఎంపీడీవో: మండలంలో హరితహారం కింద నాలుగు లక్షల 82 వేల 276 లక్ష్యం కాగా, ఇంతవరకు 2లక్షల 50 వేల మొక్కలు నాటాం.

ఆంధ్రజ్యోతి:ఉపాధి హామి కూలీలు ఎంతమంది పనిచేస్తున్నారు. ?

ఎంపీడీవో: మండలంలోని 10 గ్రామాలలో 520 మంది ఉపాధి కూలీలు హరిత హారంలో పనిచేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి:స్వయం ఉపాధి పథకం కింద ప్రస్తుతం ఏ పథకాలు ఉన్నాయి. ?

ఎంపీడీవో:ఎస్సీ కార్పొరేషన్ కింద ఉపాధి కల్పనకు 16 యూనిట్లు వస్తాయి. దరఖాస్తులు స్వీకరించాం.

ఆంధ్రజ్యోతి:మండలంలో జీపీ పన్నుల వసూల లక్ష్యం ఎంత ?

ఎంపీడీవో:మండలంలోని గ్రామాల పంచాయితీ పన్నుల వసూలు కోటి 25 లక్షలు లక్ష్యం కాగా డిసెంబర్‌లోగా వంద శాతం వసూలు పూర్తి చేస్తాం.

ఆంధ్రజ్యోతి:మండలానికి కొత్తగా ఎన్ని పెన్షన్‌లు మంజూరయ్యాయి. ?

ఎంపీడీవో:బీడీ కార్మికుల పెన్షన్ 850 వృదాప్య పెన్షన్‌లు 290 మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి:14వ ఆర్థిక సంఘం నిధులు దేనికి ఖర్చు చేస్తారు?

ఎంపీడీవో:మండలానికి 14వ ఆర్థిక సంఘం నిధులు 2017- 18 సంవత్సరానికి విడుదల అయ్యాయి.

- మోర్తాడ్

నాలుగేళ్లుగా పూర్తికాని అంగన్‌వాడీ భవనం

● అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన తీరు ● పట్టించుకోని అధికారులు



అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడి భవనం



వరండాలో గుంతలు పడిన దృశ్యం

జర దేఖో!!

మోర్తాడ్: మండల కేంద్రంలోని గోవింద్‌రెడ్డి కాలనీలో నాలుగేళ్లుగా అంగన్‌వాడీ భవనం అర్ధాంతరంగా నిలిచిపోయింది. అంగన్‌వాడీ భవన నిర్మాణానికి నాలుగేళ్ల క్రితం మండల జనరల్ ఫండ్‌నుంచి నాలుగు లక్షలు మంజూరయ్యాయి. అయితే సదరు కాంట్రాక్టర్ 4 లక్షల మేరకు పనులు చేశారు. నిధులు అదనంగా మంజూరు కాకపోవడంతో అసంపూర్తిగా మిగిలిపోయింది. దీంతో వృథాగా ఉన్న భవనంలో మద్యపాన ప్రియులకు , అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ప్రస్తుత భవనం పూర్తి కావడానికి అదనంగా నిధులు మంజూరు కావాల్సి ఉంది. భవనానికి నీటి సౌకర్యంతో పాటు తలుపులు, కిటికీలు, ప్రహరీ గోడ,విద్యుత్ సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉంది. మండల అధికారులు అంగన్‌వాడీ భవనాన్ని పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. భవనం నిర్మించి నాలుగేళ్లు కావడంతో వరండాల్లో గుంతలు పడి శిథిలావస్థకు చేరుకుంటుందని అంటున్నారు. అప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవనాన్నికి అదనంగా నిధులు మంజూరు చేసి పూర్తి చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేయాలి



నాలుగేళ్ళుగా వృథాగా ఉన్న అంగన్‌వాడీ భవనానికి అధికారులు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలి. ఈ భవనం అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారింది. భవనం పూర్తి చేయకపోతే శిథిలమైపోతుంది. ఇప్పటికై అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవననిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలి.

- మోద్గు భూమన్న, మోర్తాడ్

జీపీ నిధులతో పూర్తి చేస్తాం..



గోవింద్‌రెడ్డి కాలనీలో అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడీ భవనానికి నిధులు మంజూరు చేస్తాం. భవనం పూర్తి కావడానికి అవసరమయ్యే నిధులు గ్రామ పంచాయితీ నుండి కేటాయిస్తాం. వారంరోజులు భవనం పనులు చేపట్టి పూర్తి చేయిస్తాం.

- దడివె నవీన్, సర్పంచ్, మోర్తాడ్

ఎంఆర్ టీకాపై విద్యార్థులకు అవగాహన

వేల్పూర్: మీజిల్స్ రుబెల్లా వ్యాధి నివారణ టీకాలపై మండల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం పడిగెల, కుకునూర్ , అంక్సాపూర్, కోమన్‌పల్లి గ్రామాలలోని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ప్రభాకర్ మాట్లాడుతూ మీజిల్స్ రుబెల్లా వ్యాధి ఎలా వస్తుంది, వాటి లక్షలు, నివారణగా ఎంఆర్ టీకా ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది వేణుగోపాల్, మహేష్, బాలలక్ష్మీ, రోజ్లిన్, ఆశ వర్కర్లు, ఉపాధ్యా యులు విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో కొనసాగుతున్న త్రీ ఆర్‌ఎస్ కార్యక్రమం

వేల్పూర్: మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామ ప్రాథమిక పాఠశాలలో త్రీఆర్‌ఎస్ కార్యక్రమం కొనసాగుతుంది. పాఠశాలలోని వివిధ తరగతులలో వెనుకబడిన విద్యార్థులు తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడంతో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియ నేర్పడం వంటి అంశాలపై తీఆర్‌ఎస్ కార్యక్రమం 60 రోజుల పాటు కొనసాగు తుందని హెచ్‌ఎం బాషీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, లింబగిరి, రోహిత్, పాల్గొన్నారు.

'వంట గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

మోర్తాడ్: కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎత్తివేతలో భాగంగా వంట గ్యాస్ ధరను పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాయలం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ సూర్యప్రకాష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల ఏఐకేఎమ్ఎస్ అధ్యక్షులు ఎమ్ నారాయణ, డివిజన్ ఉపాధ్యక్షుడు కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడం వల్ల వినియోగధారులపై భారం పడుతుందని అన్నారు. ఒక వైపు నిత్యవసర వస్తువులు, కాయగూరల ధరలు పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మరోవైపు గ్యాస్ సిలెండర్‌పై సబ్సిడీ ఎత్తివేయడంతో మరింత భారం పెరుగుతుందని అన్నారు. కేంద్రం వెంటనే పెంచిన ధరను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇస్తున్న సబ్సిడీలను తగ్గించాలని ప్రపంచ బ్యాంక్ ఆదేశాలను అనుగూణంగా ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. ప్రజల వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ ధరను పెంచడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మీ, గంగారాం, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



తహసీల్దార్ వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతు నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ముత్యాల సునీల్‌రెడ్డి

భీమ్‌గల్ రూరల్: భీమ్‌గల్ మండలంలోని పురాణిపేట్ గ్రామంలో మంగళవారం ఇటీవల మరణించిన గంగాధర్ కుటుంబ సభ్యులకు ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుక్కజి నాయక్, గట్టు మాణిక్యం, శ్రీనివాస్, దిలీప్, కృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'జీఎస్టీ వల్ల బీడీ కార్మికుల ఉపాధికి దెబ్బ'


మోర్తాడ్: లక్షలాధి మంది బీడీ కార్మికుల ఉపాధికి తీవ్ర నష్టం తీసుకువచ్చే జీఎస్టీని మినహాయించాలని ప్రగతీ శీల బీడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎమ్ సత్తెక్క, ఏఐకే ఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి కే రాజేశ్వర్ అన్నారు. బుధవారం మండలంలోని వడ్యాట్ గ్రామంలో జీఎస్టీ గురించి బీడీ కార్మికులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమను రక్షించడానికి బదులు నిర్వీర్యం చేయడానికి ప్రాధాన్యతను ఇస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికులపై అనుసరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అమలు చేయడం వల్ల ఉత్పత్తి తగ్గిపోయి బీడీ కార్మికులకు ఉపాధి కోల్పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమణి, రేఖ, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

5న కమ్మర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం

కమ్మర్‌పల్లి: ఈ నెల 5 న కమ్మర్‌పల్లి మండల సర్వసభ్యసమావేశం జరుగుతుందని మండల ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు మండలపరిషత్ కార్యాలయలంలో ఎంపీపీ మలావత్ కౌసల్య ప్రకాష్ అధ్యక్షతన జరిగే మండల సర్వ సభ్య సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు, మండల సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

లెన్స్ స్టోరీ

మధ్యలోనే నిలిచిన డబుల్ రోడ్డు పనులు..



మోర్తాడ్ జాతీయ రహదారినుంచి గ్రామంలోకి నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. పోలీస్ స్టేషన్ వరకు బీటి రోడ్డు వేశారు. రోడ్డు కు ఇరువైపులా కంకరతో నింపారు. రోడ్డుపై కంకర వేసి బీడి వేయకుండా నిలిపి వేశారు. దీంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబందిత అధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తి చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- మోర్తాడ్

అవినీతిపై పోరాడితే దాడులు చేస్తారా?

● శ్రీరాంపూర్ సర్పంచ్‌పై ఫీల్డ్ అసిస్టెంట్ దాడిని ఖండించిన సర్పంచులు ● విధుల నుంచి తొలగించాలని డిమాండ్

బాల్కొండ: గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో అవినీతిని వేలెత్తి చూపితే దాడి చేస్తారా అని సర్పంచులు ప్రశ్నించారు. బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ మంతెన చిన్నయ్యపై అదే గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ అతని సోదరుడు శ్రీకాంత్‌తో పాటు పలువురు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారని ఆయన భార్య పెద్ది లక్ష్మి జులై 25న బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిపై పోరాడితే దాడి చేయడం బాధాకరమన్నారు. ప్రజా ప్రతినిధిపై దాడి చేసి గాయపర్చడం హేయమైన చర్య అన్నారు. అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌ను విధుల నుంచి తొలగించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర సర్పంచుల ఫోరం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ, జలాల్‌పూర్, వెల్కటూర్, శ్రీరాంపూర్ సర్పంచులు తౌటు గంగాధర్, గంగారాం, సంగునాయక్, మంతెన చిన్నయ్య, నాయకులు మండల గంగారాం, తలారి గంగాధర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచులు

ఆంధ్రజ్యోతి
17
నిజామాబాద్ రూరల్
నిజామాబాద్ । గురువారం 3 ఆగస్టు 2017

గురుకుల పాఠశాలలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ శిక్షణ

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి బాలికల గురుకుల కళాశాలలో అండర్-10, అండర్-12 బాలికల రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టుకు శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సరోజిని దేవీనాయుడు, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గంగామోహన్‌లు ప్రారంభించారు. ఈ శిక్షణకు వివిధ జిల్లాల నుంచి అండర్-10 బాలికలు 25 మంది, అండర్-12 25మంది క్రీడాకారులు తరలివచ్చారు. శిక్షణ శిబిరంలో తుది జట్టుకు ఎంపికైనవారు ఈ నెల 9 నుంచి 11వరకు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో జరగనున్న జాతీయ స్థాయి మినీ సాఫ్ట్‌బాల్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.


బీటలు వారుతున్న పొలాలు

- ఆందోళనలో రైతులు
- గ్రామ దేవతలకు జలాభిషేకాలు

సిరికొండ : వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో బోరుబావుల్లో నీళ్లున్న రైతులు వరినాటు వేసి నెల రోజులవుతుంది. అపుడే పొలాలకు నీళ్లందక బీటలు వారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సారి వర్షాకాలం మొదట్లో భారీ వర్షం పడడంతో రైతులు ఎంతో ఆనందంగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. జూన్ 6న భారీ వర్షం కరిసిన నేపథ్యంలో రైతులు మొదట ఆరుతడి పంటలు సాగు చేశారు. ఆ తర్వాత అడపా దడపా కురిసిన వర్షాలకు కొందరు రైతులు, బోరుబావుల్లో నీళ్లున్న రైతులు నారు పోశారు. జూలై నెల మొదటి వారం నుంచి వరి నాట్లు వేస్తున్నారు. నెల రోజుల నుంచి మండలంలో సరైన వర్షాలు కురవక పోవడం, నాట్లు వేసిన రైతులు

వర్షాల కోసం రైతన్న ఎదురుచూపు

వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో రైతులు వరి నాట్లు వేశారు. తీరా వర్షాలు కురువక ముఖం చాటేయడంతో రైతుల్లో ఆందోళన పెరిగింది. ఎకరాన పదివేలకు పైగా పెట్టుబడి పెట్టి వరినాట్లు వేసిన రైతుల ముఖాల్లో కళ తప్పింది. ఎండిపోతున్న పొలాలను చూసి రైతులు కలత చెందుతున్నారు. ఈ సారి వరుణుడు కరుణిస్తేనే తమ పంట పొలాలు దక్కుతాయని రైతులు అంటున్నారు. రైతులు వరుణిడిపై బారం వేశారు. వర్షాల కోసం రైతులు, యువకులు గ్రామాల్లో కప్ప తల్లి ఆటలు



నీళ్లందక ఎండిపోతున్న వరి పొలాలు

ఆడుతూ దేవుల్లకు జలాబిషేకాలు చేస్తున్నారు. గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేసి అన్న దానాలు చేస్తున్నారు. మొక్కజొన్న, సోయా పంటలకు నీటి తడి అందక వాడిపోతున్నాయి. ఇలాగే మరో రెండు మడు రోజులు వర్షాలు కురువకపోతే మాత్రం మొక్కజొన్న, సోయా బీన్ పంటలు సైతం ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. సిరికొండ మండలంలో వరి పంట 10359 ఎకరాలు, సోయా పంట 3002 ఎకరాలు, మొక్కజొన్న 699 ఎకరాలు, పెసర 102 ఎ కరాల్లో రైతులు సాగు చేశారు. పసుపు 112 ఎకరాల్లో సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటేశం చెప్పారు. ఈ సారి వర్షాలు కురువక పోతే రైతుల పరిస్థితి అదో గతేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. చెరువుల కింద భూములన్నీ బీడు భూములు గానే మిగిలిపోయాయి.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు

డిచ్‌పల్లి: ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో వర్షాల కోసం గ్రామ వీడీసీ కమిటీ సభ్యులు గ్రామ దేవతలకు గంగా జలాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 50 రోజులు గడుస్తున్నా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని వరుణ దేవా కరునించు అంటూ గంగాజలాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ కమిటీ ప్రతినిధులు ఆనంద్, కిష్టయ్య, లింబాద్రి, రవి, గంగాదాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.


వర్షాల కోసం ఖిల్లా డిచ్‌పల్లిలో పూజలు చేస్తున్న దృశ్యం


అధికారులతో మాట్లాడుతున్న జేసీ రవీందర్‌రెడ్డి

రైతు సమస్యల పరిష్కారం కోసం ఇంటింటి సర్వే: జేసీ

మోపాల్: ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మోపాల్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను, అక్కడ ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 242 గ్రామాల్లో రెవెన్యూ సర్వేలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 61 గ్రామాల్లో పూర్తి చేశామన్నారు. ఈ నెలాఖరులోపు మిగతా గ్రామాల్లో కూడా పూర్తిచేస్తామన్నారు. ఇప్పటివరకు ఉన్న భోగస్ పట్టాలపై సమగ్ర విచారణ జరుపుతున్నామన్నారు. జేసీ వెంట తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఐ నారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

టీఆర్‌ఎస్‌ది రైతు వ్యతిరేక ప్రభుత్వం : కిసాన్‌మోర్చా


సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు

సిరికొండ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ చేస్తామని చెబుతున్నా ముఖ్యమంత్రి అరచేతిలో వైకుంఠం చూపిస్తూనే ఆత్మహత్యల తెలంగాణగా మార్చారని కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలీ మధుసూధన్‌రెడ్డి మండిపడ్డారు. సిరికొండలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం లక్ష లోపు రుణాల మాఫీ చేసినట్లు ప్రకటించినప్పటికీ ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం వడ్డీలకే సరి పోయాయన్నారు. రైతులకు కొత్త రుణాల కోసం వెళ్లే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వక పోగా కనీసం పాస్ పుస్తకాలు కూడా మేనేజర్లు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలమలకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజన్న, ఉపాధ్యక్షుడు నర్సయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ మండల ఇన్‌చార్జి బాగారెడ్డి, మండల అధ్యక్షుడు లింబాద్రిగౌడ్, శివరాం రాజేశ్వర్ రెడ్డి, బొర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఓటుహక్కు అవగాహనపై మాక్ పోలింగ్

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో బుధవారం కళాశాల విద్యార్థిని, విద్యార్థులచే ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ మాక్‌పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ప్రజాస్వామ్య యుతంగా ఓటు హక్కులో పాలుపంచు కునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని విద్యార్థులందరూ నిర్భయం గా, నిస్వార్థంగా ఓటు వేసేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రధానమంత్రిగా అనిల్ కుమార్‌ను ఎన్నుకోగా, విద్యామంత్రిగా లక్కవర్తి శైలజ, ఆరోగ్య మంత్రిగా రాజేశ్వర్, క్రీడల మంత్రిగా దినేష్ కుమార్‌లను ఓటు హక్కుతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన విద్యార్థిని మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఓటుహక్కులో పాల్గొనేందుకు తమకు అవకాశం లభించిందని పేర్కొన్నారు.



ఓటు వేయడానికి బారులుతీరిన విద్యార్థులు

గోదాం నిర్మాణ పనులకు భూమి పూజ

ఆర్మూర్ అర్బన్ : జక్రాన్‌పల్లి మండలం కలిగోట గ్రామంలో గోదాం నిర్మాణ పనులను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ ఆత్మకూరి నర్సయ్య భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం నిల్వకోసం గోదాం నిర్మాణం చేపడుతున్నారు. సుమారు 250 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉంచె గోదాం నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజాప్రతినిధుల శంకుస్థాపన

మోపాల్: మండలంలోని బోర్గాం(పి)లో బుధవారం ఎంపీపీ యాదగిరి, జడ్పీటీసీ సభ్యురాలు పుప్పాల శోభ, సర్పంచ్ చిలుక సాయిలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. పంచాయతీకి సంబంధించిన 6లక్షల నిధులతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసినట్లు సర్పంచ్ సాయిలు తెలిపారు. గ్రామా భివృద్ధే ధ్యేయంగా గ్రామంలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, మురుగు కాలువలను ని ర్మిస్తున్నామన్నారు. ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామంలో సాధ్యమైనంతవరకు అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, మెటల్ రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి అందరి సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ సుభాష్, ఉపసర్పంచ్ గంగారెడ్డి (చిరంజీవి), మాజీ సర్పంచ్ చిట్టి సాయిరెడ్డి, ఎర్రన్న, రాజశేఖర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య పరిష్కరిస్తాం'

సిరికొండ : తాగునీటి సమస్య కల్పించాలని మంగళవారం సిరికొండలో మహిళల ధర్నాకు స్పందించిన అధికారులు బుధవారం రామడుగు గ్రామానికి వచ్చి సమస్యను తెలసుకున్నారు. గ్రామంలో తాగు నీటి సమస్య చాలా జటిలంగా ఉందని సిరికొండకు మంగళవారం వచ్చి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన నేపథ్యంలో బుధవారం ఎంపీడీవో శ్రీనివాస రావు, ఉప తహసీల్దార్ ఆనంద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హర్షద్ తదితరులు రామడుగు గ్రామానికి తరలివచ్చారు. దీంతో ఎంపీడీవో ఇతర అధికారులు బోరు బావులు తవ్వుకున్న రెతులను పిలిచి మాట్లాడారు. రోజు ట్యాంకు నిండే వరకు నీటిని ఇవ్వాలని సంబంధిత రైతులను ఒప్పించారు.

కూరగాయల పంట సాగుపై రైతులకు అవగాహన

ఆర్మూర్ అర్బన్ : జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జగిత్యాల విద్యార్థులు రైతులకు కూరగాయల పంట సాగుపై అవగాహన కల్పించారు. విశ్వ విద్యాలయం విద్యార్దులు సంతోష్ కుమార్, శశిధర్, మహేష్, ప్రవీణ్, భగవాన్, పదీప్, రైతులకు వంకాయ పంట సాగుపై పలు సూచనలు చేశారు. వంగలో కొమ్మకాయ తొలుచు పురుగు నుంచి రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలను రైతులకు వివరించారు. అధిక దిగుబడులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

బెటాలియన్‌లో తెలంగాణకు హరితహారం

డిచ్‌పల్లి: తెలంగాణకు హరితహారంలో భాగంగా తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో బుధవారం అసిస్టెంట్ కమాండెంట్లు దేవీదాస్, రమణాచారి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బెటాలియన్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ఏడవ పోలీస్ బెటాలియన్‌ను రాష్ట్రంలోనే హరిత బెటాలియన్‌గా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారాన్ని అందజేస్తున్నానని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

'ఇంటికి ఐదు మొక్కలను నాటుకోవాలి'

సిరికొండ : ఫలసహాయాన్నిచ్చే మొక్కలను ప్రతీ ఇంటి ముందర ఐదు చెట్లను నాటుకుంటే భవిష్యత్తులో ఆర్థిక వనరులు సమకూరుతాయని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా సమసన్యకర్త రాజేందర్ కోరారు. సిరికొండ మండలం మైలారం గ్రామంలో బుదవారం కళకారులు పాటలు పాడి హరిత హారం ఆవశ్యకతపై, స్వచ్ఛ భారత్ పథకంలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. రాజేందర్ మాట్లాడుతూ మానవ మనుగడ సాధించాలంటే చెట్ల జీవనాధారమని అన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ధర్పల్లి: విద్యుదాఘాతంతో మండలంలోని హొన్నాజీపేట్ గ్రామానికి చెందిన రాజయ్య (55) అనే వ్యక్తి బుధవారం రాత్రి మృతి చెందాడు. రాజయ్య డిష్ కేబెల్ కట్టడానికి ఇనుప పైపును బిగిస్తుండగ పైన ఉన్న 33/11కెవి విద్యుత్ తీగలకు ఇనుప స్తంభం తగలడంతో స్తంభాన్ని పట్టుకున్న రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంచార్జ్ ఎస్సై ఉపేంధర్‌రావ్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరాలో అవాంతరాలు

డిచ్‌పల్లి: బర్ధీపూర్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవాంతరాల కారణంగా అటు రైతులు, ఇటు వ్యాపారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. సబ్‌స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది సరఫరా విషయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మేయింటెనెన్స్ పేరుతో సరఫరాను ఇష్టారాజ్యంగా తొలగిస్తున్నారని రైతులు తెలిపారు. సరఫరా విషయంలో విద్యుత్ సిబ్బంది సరైన సమాధానం చెప్పడం లేదని విద్యుత్ బిల్లుల విషయంలో ముక్కుపిండి వసూలు చేసే సిబ్బంది సరఫరా అవాంతరాల విషయంలో ఎలాంటి నోరు మెదపడం లేదని వారన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇక నుంచి బర్ధీపూర్ సబ్‌స్టేషన్ నుంచి ఎలాంటి సరఫరా ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నిజామాబాద్ రూరల్: గుండారం గ్రామ పంచాయతీ పరిధి శాస్త్రినగర్‌లోని నిర్మలాభవన్ వృద్ధాశ్రమంలో మాజీ మంత్రి సుదర్శన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 11 గంటలకు రూరల్ కాంగ్రెస్ మైనార్టీ నేతలు ఆశ్రమంలో సుదర్శన్ రెడ్డి బర్త్‌డే కేక్ కట్ చేశారు. అనంతరం వృద్దులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటొ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్ట్‌లెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km


2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L = $\frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M = $\frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N = $\frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O = $\frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P = $\frac{315}{3}$
= 105 km/hr
Required % = $\left(\frac{57}{105}\times100\right)$%
= 54.28% » 54%

4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% = $\left(\frac{54}{89}\times100\right)$%
= 64.28% » 64%

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9\times100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method



Required ratio = 1 : 1
C.P of mobile = $\frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference = $\frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
2 × 30 × 4 × 10 = 45 × 8 × d
(Here d = days)
$d = \frac{2\times30\times4\times10}{45\times8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x\times7\times3}{100} + \frac{5\times9\times6}{100} + \frac{5\times10\times6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000-(83-53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సమర్పణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులు

సాయిలు కొనుగోలు చేసిన కావేరి కంపెనీ విత్తనాలు



అయ్యో.. అన్నదాత

● ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఆగని నకిలీ విత్తనాల విక్రయాలు

గాంధారి: నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం ఎన్ని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా, వెంటనే దానికి విరుగుడును వ్యాపారులు కనుగొంటున్నారు. నకిలీ విత్తనాలను తీసుకుని రైతులు నట్టేట మునుగుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నా.. ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కామారెడ్డి జిల్లా, గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామానికి చెందిన సాయిలు అనే రైతు గాంధారిలోని ఫెస్టిసైడ్స్ దుకాణంలో మొక్కజొన్న విత్తనాలను తీసుకున్నారు. సదరు రైతు వ్యవసాయ భూమిలో మొక్కజొన్న వేయగా, అందులో ఎక్కడా కూడా విత్తనం మొలకెత్తలేదు. దీంతో సదరు రైతు ఆర్థికంగా నష్టపోయాడు. కావేరి కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను తీసుకున్నట్లు సదరు రైతు తెలిపాడు. ఆరెకరాల్లో విత్తనాలను చల్లగా, ఎక్కడా మొలకలేకపోవడంతో సీడ్ నకిలీవని తోటి రైతులు చెబుతున్నారు. ఆరెకరాలకు ఎంతో పెట్టుబడి పెట్టిన తన పొలంలో పంట కలిసివస్తే బతుకు సాగించవచ్చని ఆశించిన రైతుకు కన్నీరే మిగిలింది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో మండలంలో సుమారు 11వేల హెక్టార్లలో మొక్కజొన్న పంటను రైతుల సాగుచేశారు. మరో 11 వేల హెక్టార్లలో పత్తి పంటను, 5,600 హెక్టార్లలో సోయాపంటను సాగుచేస్తున్నారు. కాగా, ఈ సంవత్సరం మొక్కజొన్నపైనే రైతులు ఎక్కువగా దృష్టిసారించి పంట సాగు చేపట్టారు. గత సంవత్సరం అత్యధికంగా సోయా పంటను సాగుచేసిన రైతులు దిగుబడులు అనుకున్న స్థాయిలో రాకపోవడంతో ఈ ఏడాది మొక్కజొన్నపై ఆసక్తి చూపారు. అయితే నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వం ఎన్ని ఎత్తులు వేసినా, వ్యాపారులు వాటిని చిత్తు చేస్తూ, ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. దీనికితోడు ఉమ్మడి జిల్లాలోనే గాంధారి మారుమూల మండలం కావడంతో ఇక్కడికి అధికారులు రారనే ఆలోచనలో వ్యాపారస్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని ఫెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తారని సమాచారం వస్తే కొంత మంది వ్యాపారులు ముందుగానే సమాచారం తెలుసుకుని, దుకాణాలకు తాళాలు వేసి వెళ్తున్నారు. అధికారులు వెళ్లగానే యథావిధిగా వారి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోయినా, వారిని బయటకు రానీయకుండా ముందుగానే దుకాణ యజమానులు ఎంతో కొంత ఇచ్చి సెటిల్ చేసుకుంటున్నట్లు సమాచారం. నాగ్లూర్ గ్రామానికి చెందిన నష్టపోయిన రైతుకు ఓ మధ్యవర్తి డబ్బులు ఇప్పిస్తామని, తొందర పడవద్దని ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. నకిలీ విత్తనాల వ్యవహారం బయటకు రాకుండా వ్యాపారులు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా, నకిలీ విత్తనాలను అరికట్టడంలో విఫలమవుతున్నారు.



మొలకెత్తని పంటలో బాధిత రైతు సాయిలు

వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి..

నకిలీ విత్తనాలు విక్రయించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి. ఆరెకరాల్లో కావేరి కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను వేశాను. ఒక్క ఎకరాలో కూడా విత్తనం మొలకెత్తలేదు. వ్యవసాయాధికారులకు సమాచారమందిస్తే భూమిని పరిశీలించి శ్యాంపిల్స్‌ను సేకరించారు. వ్యాపారులు ఏం చేసుకుంటావో చేసుకో అంటున్నారు. నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

- సాయిలు, బాధిత రైతు

నాలుగు రోజుల్లో హరితహారం లక్ష్యం పూర్తికావాలి

● ముగ్గురు టీఏలకు షోకాజ్ నోటీసులు జారీచేయండి ● నందిపేట్ సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆదేశం



సమావేశానికి హాజరైన ఈజీఎస్ సిబ్బంది



మాట్లాడుతున్న కలెక్టర్, ఇతర అధికారులు

నందిపేట్: హరితహారం లక్ష్యం నాలుగు రోజుల్లో పూర్తికావాలని కలెక్టర్ యోగితారాణా అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హరితహారం అమలుపై అన్ని శాఖల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినవారిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో 50 శాతానికి మించి మొక్కల లక్ష్యం పూర్తికాకపోవడంతో సంబంధిత అధికారులపై ఆమె నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీలవారీగా వివరాలను సేకరించారు. గ్రామానికి 40వేల మొక్కల వంతున నాటాలని టార్గెట్ ఉండగా, వెనుకబడి పోయిన గ్రామాల అధికారుల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఉద్యోగులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ఎంపీడీవో నాగవర్ధన్, ఈజీఎస్ ఏపీవో పోశెట్టిని నిలదీశారు. నాలుగు రోజుల్లో నిర్దేశించిన లక్ష్యం పూర్తిచేయాలని ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహించిన ఈజీఎస్ టీఏలు రవీందర్, పద్మ, సాయికుమార్‌కు షోకాజ్ నోటీసులివ్వాలని పీడీ వెంకటేశ్వర్లును కలెక్టర్ ఆదేశించారు. శాఖలవారీగా వివరాలను సేకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఎంపీడీవోకు సూచించారు. సిద్ధాపూర్ గ్రామంలో నెలరోజులుగా హరితహారం ఎందుకు నిర్వహించడంలేదని, మీ నిర్లక్ష్యం కారణంగా పథకానికి, ప్రభుత్వానికి తలవంపులు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల్లో మొక్కలు నాటడం పూర్తిచేయాలని, లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్‌వో ప్రసాద్, భూగర్భ జలవనరుల అధికారి జగన్నాథరావు, మైన్స్ ఏడీ సత్యనారాయణ, పీడీ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి మోహన్‌రెడ్డి, ఎంపీడీవో నాగవర్ధన్, ఇన్‌చార్జి తహసీల్దార్ సుదర్శన్ తదితరులున్నారు.

నామ్‌ను పరిశీలించిన ట్రైనీ ఐఏఎస్ బృందం



వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలిస్తున్న ట్రైనీ ఐఏఎస్‌లు

ఖిల్లా: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ట్రైనీ ఐఏఎస్ బృందం బుధవారం పర్యటించింది. మార్కెట్ యార్డ్‌లో నామ్ విధానం అమలవుతున్న తీరును ఈ బృందం పరిశీలించింది. రైతులకు మార్కెట్ కమిటీ కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లోని కంప్యూటర్ గదిని, వ్యాపార లావాదేవీలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ, మార్కెట్‌లో ఈ-నామ్ విధానం అమలుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. వీరికి వ్యవసాయ మార్కెట్ సిబ్బంది వివరాలను అందజేశారు. మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరక్టర్ రవికుమార్, ఈఈ గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి స్వరూపరాణి, ఏడీఎం రియాజ్‌అహ్మద్, కమిటీ సిబ్బంది విజయ్‌కిషోర్, శంకర్‌దాస్, నరేందర్ తదితరులున్నారు.

గోతులు తీశారు.. మొక్కలు మరిచారు..



మొక్కలు నాటేందుకు డివైడర్ మధ్యలో తీసిన గోతులు

ఫొటో న్యూస్



గోతులు తీసినా.. డాంబర్‌ను తొలగించని దృశ్యం

హరితహారం కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి జాతీయ రహదారి నుంచి రైల్వేస్టేషన్ వరకు రోడ్లు, భవనాల శాఖ అధికారులు డివైడర్ మధ్యలో మొక్కలు నాటేందుకు ఇటీవల గోతులను తవ్వించి, ఇంతవరకు మొక్కలు నాటలేదు. తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా తీసిన గోతుల కింద డాంబర్ రాళ్లను కూడా తొలగించకుండానే మొక్కలు నాటేందుకు గోతులను ఏర్పాటుచేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ గోతుల కింది భాగంలో డాంబర్ రాళ్లను తొలగించి, మొక్కలు నాటి, హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- డిచ్‌పల్లి

విద్యారంగ సమస్యలపై విద్యార్థి సేనా కలెక్టరేట్ ముట్టడి

నిజామాబాద్ అర్బన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ నవ నిర్మాణ్ విద్యార్థి సేనా బుధవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోకి వెళ్ళేందుకు ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు కమల్ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై చిన్నచూపుచూ స్తుందన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయా లని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, మహేశ్, లతీఫ్, ఫైసల్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొ న్నారు.

సమస్యలకు నిలయంగా 40వ డివిజన్

◆ అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీలు ◆ కాలనీలలో పేరుకుపోయిన చెత్త



అధ్వానంగా ఉన్న డ్రైనేజీ

నిజామాబాద్ అర్బన్: నగర కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ సమస్యలకు నిలయంగా మారింది. డివిజన్ పరిధిలో గల దుబ్బ, మార్వడిగల్లి, గంజ్, గుమస్తా కాలనీ, యాదవ సంఘం ప్రాంతాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. డివిజన్ పరిధిలో డ్రైనేజీల నిర్మాణం సక్రమంగా లేక మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. కాలనీలలో చెత్త పేరుకుపోతున్న తొలగించే నాథుడే కరువయ్యాడు. రోడ్ల పరిస్థితి డివిజన్‌లో దారుణంగా ఉంది, ప్రధాన రోడ్లు బాగున్న కాలనీలలో రోడ్లు మాత్రం వర్షం పడితే నడిచే పరిస్థితిలేదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల రోడ్లన్నీ గుంతలమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్లపైనే చెత్త..

డివిజన్ పరిధిలో పారిశుధ్య సమస్య అధికంగా ఉంది. కాలనీలలో చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయి దుర్వాసన వస్తున్న కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడంలేదు. యాదవ సంఘం ప్రాంతంలో చెత్త పేరుకపోయి రోడ్డుపైన ఉన్న తొలగించడం లేదు.

అధ్వానంగా రోడ్లు..

డివిజన్ పరిధిలోని గుమస్తా కాలనీ, మహేశ్వరి భవన్ ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వర్షం పడితే చాలు రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. యాదవ సంఘం ప్రాంతంలోని రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. ముఖ్యంగా గుమస్తా కాలనీ సమస్యలతో సతమతమవుతుంది. ఆ కాలనీలో కనీస వసతులు లేవు. రోడ్లు, డ్రైనేజీలు లేక కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే వర్షపునీరంతా ఇళ్లలోకి చేరుతుంది. గుమస్తా కాలనీ గుండా వెళ్లే ప్రధాన డ్రైనేజీ నిర్మాణం లేక పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపిస్తుంది. దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు కాలనీవాసులు చెబుతున్నారు.


రోడ్డు పక్కనే చెత్తా చెదారం

కాలనీలో ఉండలేక పోతున్నాం..



చిన్నపాటి వర్షానికే కాలనీ మొత్తం చిత్తడిగా మారుతుంది. కాలనీలో మట్టి రోడ్లు ఉండటంతో వర్షం పడితే చాలు అడుగుపెట్టే పరిస్థితి లేదు. తాగు నీటికి ఇబ్బంది ఉంది. కాలనీ గుండా వెళ్తున్న డ్రైనేజీతో అనేక ఇబ్బందులు ఉన్నాయి. డ్రైనేజీ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి రాత్రి వేళలో భయపడాల్సిన పరిస్థితి ఉంది. వీధిలైట్లు కూడా లేవు. రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తే బాగుంటుంది.

- బాబురావు, గుమస్తా కాలనీ

కోటి 20లక్షల ప్రతిపాదనలు పంపాం..



డివిజన్‌లో ఇదివరకే 22లక్షలతో గంజ్ వద్ద సీసీ రోడ్డు పనులు చేశాం. 72 లక్షలతో గంజ్‌లో డ్రైనేజీ నిర్మించాం. డివిజన్ పరిధిలో 50లక్షల నిధులతో డ్రైనేజీలు నిర్మించాం. కోటి 20 లక్షల పనులను గుర్తించి కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. దీపావళి తర్వాత పనులు ప్రారంభమవుతాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల వల్ల రోడ్డు పనులు పెం డింగ్‌లో ఉన్నాయి. అండర్ గ్రౌండ్ పనులు పూర్తయిన వెంటనే కాలనీ లో రోడ్ల పనులు మొదలవుతాయి.

- పంచరెడ్డి సురేష్, 40వ డివిజన్ కార్పొరేటర్

ఖరారైన జిల్లా అథ్లెటిక్స్ బృందం

నిజామాబాద్ స్పోర్ట్స్: ఇటీవల నాగారం రాజారాం స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ వన్డే టోర్నీలో అండర్ 14, 16, 18, 20లో ఉత్తమ ప్రతిభకనబర్చిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి డి.సాయిలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 11న ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. ఆగస్టు 12, 13 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో బలరాం, అజయ్‌కుమార్, ఎం.రమేష్, కృష్ణలు ఉన్నారు. బాలికల విభాగంలో శైలజ, నందిని, శ్రావణిలు ఉన్నారు. అండర్-16 బాలుర విభాగంలో యోగేష్, మారుతి, నాగేష్, అరుణ్, మహేందర్, శ్రీకాంత్, వెంకటేష్, బాలికల విభాగంలో గౌతమి, సరిత, ప్రియాంక, ఉమ, ఉమాపవర్‌లు ఉన్నారు. అండర్-18 బాలుర విభాగంలో అక్షయ్, తిరుమలరావు, విజయ్, మాన్‌సింగ్, రజినీకాంత్, ఎం.ఆనంద్, అనిల్‌కుమార్, బాలికల విభాగంలో అమీనా, సుప్రియ ఉన్నారు. అండర్-20 బాలుర విభాగంలో ఆకాష్, ప్రణయ్, బాబు, సీహెచ్ రాజు, శ్రీను, బి.ఓంకార్, నరేష్, అనిల్‌నాయక్, టి.రాఖేష్, ప్రవీణ్, బి.రాజేందర్, ఏ.దినేష్‌లు ఎంపికయ్యారన్నారు.

'విద్యుత్ కార్మికులను విలీనం చేసుకున్నాం'

పెద్దబజార్: విద్యుత్ సంస్థలో వివిధ కార్మికులు ఆయా కేటగిరిల కింద విలీనం చేసుకున్నామని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 327 ఐఎన్‌టీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు జాక్రియా, పూదరి గంగాధర్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2006 డిసెంబర్4న సెక్షన్ 12/8 ఇండస్రీయల్ యాక్ట్ 1947 ప్రకారం టీఈటీయూఎఫ్ చేసుకున్న ఒప్పందం ట్రేడ్ యూనియన్ ప్రకారంగా 20903 కార్మికులను విద్యుత్ సంస్థలో వివిధ కేటగిరిల కింద విలీనం చేసుకున్నారన్నారు. దీని ప్రకారంగా 29-07-2019 కార్మికులను విధుల్లోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ఎవరు కోర్టుకు వెళ్లిన చెల్లుబాటు కాదన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి విద్యుత్ సంస్థలో 13 సంఘాలతో టీఈటీయూఎఫ్‌లో టీఆర్‌వీకేఎస్ యూనియన్ లేదని ఏ రోజూ టీఆర్‌వీకేఎస్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వెంకులు, వేణుగోపాల్, చారి, గంగారాం, లక్ష్మీనారాయణ, భూమేశ్వర్, సర్దార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టీబీపై శిక్షణ

పెద్దబజార్: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం టీబీ కార్యక్రమంపై శిక్షణ త రగతులు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజర్ డాక్టర్ జయకృష్ణ, డాక్టర్ స్నేహ శుక్ల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి బిలో కొత్తగా వచ్చిన గైడ్‌లైన్స్ దృష్టిలో పెట్టుకుని టెక్నికల్ మరియు ఆపరేషనల్ గైడ్‌లైన్స్ ఫర్ టీబీ అనుదానిపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులను శిక్షణకు పిలవడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కు కేవలం 56 మంది వైద్యాధికారులు పాల్గోన్నారు. ఈ శిక్షణ వలన రోగులను గుర్తించడానికి వారికి సం బంధించిన ట్రీట్‌మెంట్‌కు సహాయపడుతుందన్నారు. జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ ప్రమిద మాట్లాడు తూ క్షయ ఒక అంటువ్యాది ఇది స్త్రీ పురుషులకు ఏ వయస్సులోనైనా, ఎవరికైన సోకవచ్చున ఆమె అన్నారు. ఇది శరీరంలో ఏ భాగానికైన రావచ్చున్నారు. ఎక్కువగా ఊపిరితిత్తులకు సోకును, దీనినే శ్యాసకోశ క్షయ అంటారని ఆమె తెలిపారు. డిఎంహెచ్‌వో డాక్టర్ జె. వెంకట్ మాట్లాడుతూ క్షయవ్యాదిని అరికట్టుటకు కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. పుట్టిన వెంటనే పసి బిడ్డలందరికి డిసిఈ సుది మందు ఇప్పించాలన్నారు. దగ్గు వచ్చినప్పుడు గుడ్డ నోటికి అడ్డుపెట్టుకోవాలన్నారు. క్షయ రోగి ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయరాదన్నారు. మందులు వాడే సమయంలో రి యాక్షన్ లాటింవి వస్తే భయపడకుండా డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. మందులు క్రమంగా వాడటం అతి ముఖ్యం. వ్యాధి లక్షణాలు తగ్గినప్పటికి వైద్యము మధ్యలో ఆపరాదన్నారు. క్షయవ్యాదిగ్రస్తులు ఉన్న ఇంట్లోని ఆరేళ్లలోపు వయస్సుగల పిల్లలకు డాక్టర్ సలహా మేరకు మందులు ఇప్పించాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో డా క్టర్ శిరీష, వివిధ పీహెచ్‌సీ డాక్టర్‌లు, టీబీ సెంటర్ ప్రతినిధులు రవి, వినోద్, శ్రీనివాస్, సూపరింటెంట్ డాక్టర్ రాములు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌కే హాస్పిటల్‌లో న్యూరో విభాగం ప్రారంభం

పెద్దబజార్: నగరంలోని ఎస్ఎస్‌కే హాస్పిటల్‌లో బుధవారం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి న్యూరో విభాగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ రోగం వచ్చిన హైదరాబాద్‌కు వెళ్లేవారని ప్రస్తుతం ఆ అవసరం లేకుండా పోయిందన్నారు. అత్యాధునిక పరికరాలన్నీ నిజామాబాద్‌కే వస్తున్నాయన్నారు. కాబట్టి డాక్టర్‌లు పేదలను దృష్టిలో పెట్టుకుని మానవత దృక్పథంతో సేవలను అందించాలన్నారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ మా ఎస్ఎస్‌కె హాస్పటల్‌లో ఏ హాస్పటల్‌లో లేని సదుపాయాలు, వెంటిలేటర్స్ వివిధ ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరో సర్జరి డాక్టర్ రమణిశ్వర్, పిల్లల వైద్యులు చక్రధర్, డాక్టర్ రాంమోహన్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రవీంధ్రనాథ్‌సూరి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల కోసం దరఖాస్తు ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: సెప్టెంబర్-5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులకోసం జిల్లాలోని ప్రభుత్వ, లోకల్‌బాడీ, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ నెల 4 లోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా విద్యాశాఖ వెబ్ సెట్‌లో చూడాలన్నారు.

నేడు శ్రావణమాస ఏకదశి మహోత్సవం

నిజామాబాద్ కల్చరల్: శ్రావణమాస ఏకదశిని పురస్కరించుకుని గురువారం ఓమౌజయాః విశ్వమహిళ సేవా సమితి ఆధ్వర్యంలో వసుదైక కుటుంబ వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్‌లో గల శ్రావ్యగార్డెన్‌లో సాయంత్రం 6.10 నిమిషాల నుంచి 9.30గంటల వరకు వేడుకలు జరుగుతాయని తెలిపారు.

రాధాకిషన్ మోదానికి నివాళి

నిజామాబాద్ కల్చరల్: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రాధాకిషన్ మోదానికి ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని కసాబ్‌గల్లిలో గల ఆయన విగ్రహానికి ఆర్య సమాజ్ అధ్యక్షుడు డి. వెంకట్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి రాజవిక్రమంలు బుధవారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని అన్నారు. రాధాకిషన్ మోదాని మనవడు ఓంప్రకాశ్ మొదాని పాల్గొని శ్రద్ధాంజలి ఘటించాడు. ఈ కార్యక్రమంలో కోశాధికారి డి.రామలింగం, రాజేశ్వర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఖిల్లా: నగరంలోని నాందేవ్‌వాడకు చెందిన పాల్దెనిఖిల్ మంగళవారం నుంచి కనిపించడం లేదని ఆయన తండ్రి పాల్దె కామశెట్టి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిఖిల్ బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఈ క్రమంలో తరుచు హైదరాబాద్‌కు వెళ్లే వాడని ఆ ఫిర్యాదులో తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం ఇంటి నుంచి హైదరాబాద్‌లో నివాసం ఉండే తన అన్న అఖిల్ ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. అయితే నిఖిల్ తన అన్న ఇంటికి వెళ్లకపోవడమే కాకుండా తన సెల్‌నంబర్‌ను స్విచ్‌ఆఫ్ చేసుకున్నాడు. అనుమానం వచ్చి ఆయన ఆచూకీ కోసం గాలించిన ఫలితం దక్క లేదు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మూడో టౌన్ ఎస్సై శ్రీహరి తెలిపారు.


'సింగూరు నుంచి 8 టీఎంసీల నీటిని విడుదల చేయాలి'

పెద్దబజార్: సింగూరు నుంచి 8 టీఎంసీల నీటిని విడుదల చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ద్వారకనగర్‌లోని ఐఎఫ్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా తగినంత వర్షాలు పడలేవన్నారు. వెంటనే సింగూరు నుంచి 8 టీఎంసీల నీటిని విడుదల చేసి సాగర్ ఆయకట్టు కింద వేసుకున్న పొలాలను పోసుకున్న నారుమళ్ళను కాపాడాలన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాయక్‌వాడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ నిర్మాణంలో.. అందరూ భాగస్వాములు కావాలి

◆ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ఇందూరు: బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములయ్యేందుకు అన్ని పార్టీల నాయకులు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్‌లో వివిధ పార్టీల నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన గాదె కృష్ణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట గోపాల్, ఎన్ఎస్‌యూఐకి చెందిన మధుసూదన్, టీడీపీకి చెందిన మాకు రవి, ముదిరాజ్ సమాజానికి చెందిన మాధవ్‌పటేల్ తమ అనుచరులతో కలిసి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, నగర మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, నగర మేయర్ ఆకుల సుజాత, జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు రాంకిసన్‌రావు, సుజిత్ సింగ్ ఠాకూర్, నవీద్ ఎక్బాల్, సిర్ప రాజు, బొబ్బిలి మురళి, పంచరెడ్డి సూరి, సత్యప్రకాష్, కొండపాక రాజేష్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో మంత్రి పోచారం

'హరితహారంలో రైతులు భాగస్వామ్యం కావాలి'

ఇందూరు: రాష్ట్రాన్ని కరువు నుంచి శాశ్వతంగా దూరం చేయడానికి చెట్టే ఆధారమని రైతులు గుర్తించి హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నగరంలోని రెండో డివిజన్ పరిధిలోని బైపాస్ రోడ్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, నగర మేయర్ ఆకుల సుజాతలు, స్థానిక కార్పొరేటర్ తేజస్వినిరెడ్డి, కలెక్టర్ యోగితారాణాతో కలిసి బైపాస్ రోడ్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మూడో విడత హరితహారం కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలోనే నిజామాబాద్ మొదటి స్థానంలో నిలవగా, రెండో స్థానంలో కామారెడ్డి జిల్లా ఇప్పటి వరకు నిలిచిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

ఇందూరు: జిల్లా కేంద్రంలో వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న భారీ మట్టి గణపతి విగ్రహ నిర్మాణానికి బుధవారం అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త భూమి పూజ చేశారు. స్థానిక పోచమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపం స్థలంలో అర్బన్ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, స్థానిక కార్పొరేటర్ కొండపాక జ్యోతి, టీఆర్ఎస్ నాయకులు రాజేష్, రవితేజ యూత్ సభ్యులు నీలగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

◆ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కటింగ్ ◆ రక్తదానం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ అర్బన్: మాజీమంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి జన్మదినాన్ని బుధవారం జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు తాహెర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర అధ్యక్షుడు కేశవేణు, ఇతర నేతలు కేక్ కట్‌కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తాహెర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో సుదర్శన్‌రెడ్డి పాత్ర కీలకమైనదని, మెడికల్ కళాశాల మంజూరు చేయించిన ఘనత ఆయనదేనన్నారు. ప్రాణహిత-చేవేళ్ల 20,21, 22ప్యాకేజీలు సాధించిన నేత సుదర్శన్‌రెడ్డి అన్నారు. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీపై ఎన్నో పోరాటాలు చేశారని జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారన్నారు.

మెడికల్ కళాశాలలో..

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పంచరెడ్డి చరణ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మెడికల్ కళాశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. జిల్లా అభివృద్ధిలో, మెడికల్ కళాశాల మంజురులో కీలకపాత్ర సుదర్శన్‌రెడ్డిదన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణతార, ముప్ప గంగారెడ్డి, బంటు రాము, మీసాల సుధాకర్‌రావు, శేఖర్‌గౌడ్, బంటు బలరాం, నాగరాజు, అంతిరెడ్డి రాజీరెడ్డి, ఘన్‌రాజ్, మోహన్ నాయక్, సుభాష్‌జాదవ్, తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మాజీమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఆసుపత్రిలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బంటు రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే అరుణతార రక్తదానం చేశారు.

గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం జిల్లాలో గొర్రెల యూనిట్ల పంపిణి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. గొర్రెల పంపిణీలో నిజామాబాద్ మూడో స్థానంలో ఉందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్దిదారుల ఎంపిక నిర్వహించాలన్నారు. గొర్రెలకు పచ్చిమేత ఏర్పాటు చేయాలని సకాలంలో టీకాలు వేయాలని మంత్రి చెప్పారు. జిల్లాలో చేప పిల్లలను బయట వ్యక్తుల నుంచి గాని దళారుల నుంచి గాని కొనుగోలు చేయవద్దని మత్స్యశాఖాధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు ప్రమాద బీమా పథకం కోసం ఇప్పటివరకు 10వేల మందిని సేకరించి అప్‌లోడ్ చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ వీసీలో కలెక్టర్ డాక్టర్ యోగితారాణా, పశుసంవర్ధకశాఖ, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్ యోగితా

ఈ నెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ యోగితారాణా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 7న కలెక్టర్ మైదానం నుంచి ర్యాలీ నిర్వహించాలని, న్యూ అంబేద్కర్ భవన్‌లో కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ నెల 5న పాఠశాలల్లో, కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, చేనేత కార్మికులు పాల్గొనే విధంగా చూడాలన్నారు.


సాయిప్రసాద్‌ను అభినందిస్తున్న బీజేపీ నాయకులు

వైశ్య ఫెడరేషన్ యూత్ అధ్యక్షుడిని అభినందించిన బీజేపీ నాయకులు

పెద్దబజార్: ఇంటర్ నేషన్ వైశ్య ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులైన పబ్బ సాయిప్రసాద్‌ను బుధవారం పలువురు బీజేపీ నాయకులు అభినందించారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణలు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, మనోహర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు శ్రేష్ఠమైనవి

◆ ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్

ఇందూరు: పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి రోగ నిరోధక శక్తిని పెంచడానికి తల్లిపాలు తప్పక ఇవ్వాలని బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవని జిల్లా ఇంచార్జ్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబెద్కర్ భవన్‌లో, మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై జిల్లాస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృతతుల్యమైన తల్లిపాలు వెలకట్టలేనివన్నారు. భారతదేశంలో ప్రతీ సంవత్సరం 26 మిలియన్ల శిశువులు జన్మిస్తున్నారని ప్రతీ రోజు 70వేల పై చిలుకు పుడుతున్నారని తెలిపారు. జాతీయ కుటుంబ సర్వే-4 ప్రకారం దేశవ్యాప్తంగా 41.6శాతం మంది పిల్లలకు మాత్రమే పుట్టిన మొదటి గంటలో తల్లిపాలు తాగిస్తున్నారని తెలిపారు. 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడి సెంటర్‌లలో గర్భవతులకు తల్లిపాలు ఇవ్వడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు హరికృష్ణ, కవితారెడ్డి, గోపాల్‌సింగ్, సత్యకుమార్‌స్వామి, డీడబ్ల్యూవో స్రవంతి, ఆర్‌వో నవనీత, సీడీపీవోలు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

ఒకే దేశం.. ఒకే పన్ను విధానం

◆ కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి హీరాలాల్ సమరియా

నిజామాబాద్ అర్బన్: దేశంలో ఒకే పన్ను ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జులై 31 నుంచి జీఎస్టీ అమలులోకి తెచ్చిందని అందరూ జీఎస్టీ పరిధిలోకి రావల్సిందేనని కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి హీరాలాల్ సమరియా అన్నారు. బుధవారం ప్రగతిభవన్‌లో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారుల్లో ఉన్న సందేహాలను నివృత్తిచేశారు. జీఎస్టీ వల్ల ప్రజలకు కలిగే లాభాలను వివరించారు. జీఎస్టీ వల్ల దేశాభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యాపారులు జీఎస్టీ అమలు చేసేందుకు బిల్లింగ్ మిషన్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపారస్థులు రిజిస్ట్రేషన్ చేసుకోని వారు చేసుకోవాలని జీఎస్టీ పరిధిలోకి రాకుండా వ్యాపారం చేస్తే సమస్యలు వస్తాయన్నారు. ఈ సమీక్షలో కలెక్టర్ యోగితారాణా, డిప్యూటీ కమిషనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు చట్ట సభలో రిజర్వేషన్లు కల్పించాలి'

ఇందూరు: చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, ప్రమోషన్‌లలో ఉద్యోగులకు రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ఈ నెల 6న చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. 7న ఓబీసీ మహా సభ, 8న పార్లమెంట్ ఎదుట ఓబీసీల బల ప్రదర్శన, 9న వివిధ మంత్రిత్వశాఖల కేంద్ర మంత్రులను, ప్రతిపక్ష నాయకులను కలిసి వినతిపత్రాలు అందజేయడం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. జిల్లాలోని బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, ప్రసాద్, వినోద్‌కుమార్, దేవేందర్, శంకర్, రవీంధర్, నారాయణరెడ్డి, భూషన్, హన్మాండ్లు, లక్ష్మన్, బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ శిక్షణ

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి బాలికల గురుకుల కళాశాలలో అండర్-10, అండర్-12 బాలికల రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టుకు శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సరోజిని దేవీనాయుడు, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గంగామోహన్‌లు ప్రారంభించారు. ఈ శిక్షణకు వివిధ జిల్లాల నుంచి అండర్-10 బాలికలు 25 మంది, అండర్-12 25మంది క్రీడాకారులు తరలివచ్చారు. శిక్షణ శిబిరంలో తుది జట్టుకు ఎంపికైనవారు ఈ నెల 9 నుంచి 11వరకు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో జరగనున్న జాతీయ స్థాయి మినీ సాఫ్ట్‌బాల్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.


బీటలు వారుతున్న పాలాలు

- ఆందోళనలో రైతులు
- గ్రామ దేవతలకు జలాభిషేకాలు

సిరికొండ : వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో బోరుబావుల్లో నీళ్లున్న రైతులు వరినాటు వేసి నెల రోజులవుతుంది. అపుడే పొలాలకు నీళ్లందక బీటలు వారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సారి వర్షాకాలం మొదట్లో భారీ వర్షం పడడంతో రైతులు ఎంతో ఆనందంగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. జూన్ 6న భారీ వర్షం కరిసిన నేపథ్యంలో రైతులు మొదట ఆరుతడి పంటలు సాగు చేశారు. ఆ తర్వాత అడపా దడపా కురిసిన వర్షాలకు కొందరు రైతులు, బోరుబావుల్లో నీళ్లున్న రైతులు నారు పోశారు. జూలై నెల మొదటి వారం నుంచి వరి నాట్లు వేస్తున్నారు. నెల రోజుల నుంచి మండలంలో సరైన వర్షాలు కురవక పోవడం, నాట్లు వేసిన రైతులు

వర్షాల కోసం రైతన్న ఎదురుచూపు

వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో రైతులు వరి నాట్లు వేశారు. తీరా వర్షాలు కురువక ముఖం చాటేయడంతో రైతుల్లో ఆందోళన పెరిగింది. ఎకరాన పదివేలకు పైగా పెట్టుబడి పెట్టి వరినాట్లు వేసిన రైతుల ముఖాల్లో కళ తప్పింది. ఎండిపోతున్న పొలాలను చూసి రైతులు కలత చెందుతున్నారు. ఈ సారి వరుణుడు కరుణిస్తేనే తమ పంట పొలాలు దక్కుతాయని రైతులు అంటున్నారు. రైతులు వరుణుడిపై బారం వేశారు. వర్షాల కోసం రైతులు, యువకులు గ్రామాల్లో కప్ప తల్లి ఆటలు



నీళ్లందక ఎండిపోతున్న వరి పొలాలు

ఆడుతూ దేవుల్లకు జలాబిషేకాలు చేస్తున్నారు. గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేసి అన్న దానాలు చేస్తున్నారు. మొక్కజొన్న, సోయా పంటలకు నీటి తడి అందక వాడిపోతున్నాయి. ఇలాగే మరో రెండు మడు రోజులు వర్షాలు కురువకపోతే మాత్రం మొక్కజొన్న, సోయా బీన్ పంటలు సైతం ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. సిరికొండ మండలంలో వరి పంట 10359 ఎకరాలు, సోయా పంట 3002 ఎకరాలు, మొక్కజొన్న 699 ఎకరాలు, పెసర 102 ఎ కరాల్లో రైతులు సాగు చేశారు. పసుపు 112 ఎకరాల్లో సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటేశం చెప్పారు. ఈ సారి వర్షాలు కురువక పోతే రైతుల పరిస్థితి అదో గతేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. చెరువుల కింద భూములన్నీ బీడు భూములు గానే మిగిలిపోయాయి.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు

డిచ్‌పల్లి: ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో వర్షాల కోసం గ్రామ వీడీసీ కమిటీ సభ్యులు గ్రామ దేవతలకు గంగా జలాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 50 రోజులు గడుస్తున్నా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని వరుణ దేవా కరునించు అంటూ గంగాజలాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ కమిటీ ప్రతినిధులు ఆనంద్, కిష్టయ్య, లింబాద్రి, రవి, గంగాదాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.


వర్షాల కోసం ఖిల్లా డిచ్‌పల్లిలో పూజలు చేస్తున్న దృశ్యం


అధికారులతో మాట్లాడుతున్న జేసీ రవీందర్‌రెడ్డి

రైతు సమస్యల పరిష్కారం కోసం ఇంటింటి సర్వే: జేసీ

మోపాల్: ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మోపాల్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను, అక్కడ ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 242 గ్రామాల్లో రెవెన్యూ సర్వేలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 61 గ్రామాల్లో పూర్తి చేశామన్నారు. ఈ నెలాఖరులోపు మిగతా గ్రామాల్లో కూడా పూర్తిచేస్తామన్నారు. ఇప్పటివరకు ఉన్న భోగస్ పట్టాలపై సమగ్ర విచారణ జరుపుతున్నామన్నారు. జేసీ వెంట తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌ఐ నారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

టీఆర్‌ఎస్‌ది రైతు వ్యతిరేక ప్రభుత్వం : కిసాన్‌మోర్చా


సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు

సిరికొండ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ చేస్తామని చెబుతున్నా ముఖ్యమంత్రి అరచేతిలో వైకుంఠం చూపిస్తూనే ఆత్మహత్యల తెలంగాణగా మార్చారని కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలీ మధుసూధన్‌రెడ్డి మండిపడ్డారు. సిరికొండలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మదుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం లక్ష లోపు రుణాల మాఫీ చేసినట్లు ప్రకటించినప్పటికీ ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం వడ్డీలకే సరి పోయాయన్నారు. రైతులకు కొత్త రుణాల కోసం వెళ్లే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వక పోగా కనీసం పాస్ పుస్తకాలు కూడా మేనేజర్లు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలమలకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజన్న, ఉపాధ్యక్షుడు నర్సయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ మండల ఇన్‌చార్జి బాగారెడ్డి, మండల అధ్యక్షుడు లింబాద్రిగౌడ్, శివరాం రాజేశ్వర్ రెడ్డి, బొర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఓటుహక్కు అవగాహనపై మాక్ పోలింగ్

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో బుధవారం కళాశాల విద్యార్థిని, విద్యార్థులచే ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ మాక్‌పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ప్రజాస్వామ్య యుతంగా ఓటు హక్కులో పాలుపంచు కునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని విద్యార్థులందరూ నిర్భయం గా, నిస్వార్థంగా ఓటు వేసేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రధానమంత్రిగా అనిల్ కుమార్‌ను ఎన్నుకోగా, విద్యామంత్రిగా లక్కవర్తి శైలజ, ఆరోగ్య మంత్రిగా రాజేశ్వర్, క్రీడల మంత్రిగా దినేష్ కుమార్‌లను ఓటు హక్కుతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన విద్యార్థిని మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఓటుహక్కులో పాల్గొనేందుకు తమకు అవకాశం లభించిందని పేర్కొన్నారు.


ఓటు వేయడానికి బారులుతీరిన విద్యార్థులు

గోదాం నిర్మాణ పనులకు భూమి పూజ

ఆర్మూర్ అర్బన్ : జక్రాన్‌పల్లి మండలం కలిగోట గ్రామంలో గోదాం నిర్మాణ పనులను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ ఆత్మకూరి నర్సయ్య భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం నిల్వకోసం గోదాం నిర్మాణం చేపడుతున్నారు. సుమారు 250 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉంచె గోదాం నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజాప్రతినిధుల శంకుస్థాపన

మోపాల్: మండలంలోని బోర్గాం(పి)లో బుధవారం ఎంపీపీ యాదగిరి, జడ్పీటీసీ సభ్యురాలు పుప్పాల శోభ, సర్పంచ్ చిలుక సాయిలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. పంచాయతీకి సంబంధించిన 6లక్షల నిధులతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసినట్లు సర్పంచ్ సాయిలు తెలిపారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా గ్రామంలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, మురుగు కాలువలను ని ర్మిస్తున్నామన్నారు. ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామంలో సాధ్యమైనంతవరకు అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, మెటల్ రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి అందరి సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ సుభాష్, ఉపసర్పంచ్ గంగారెడ్డి (చిరంజీవి), మాజీ సర్పంచ్ చిట్టి సాయిరెడ్డి, ఎర్రన్న, రాజశేఖర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య పరిష్కరిస్తాం'

సిరికొండ : తాగునీటి సమస్య కల్పించాలని మంగళవారం సిరికొండలో మహిళల ధర్నాకు స్పందించిన అధికారులు బుధవారం రామడుగు గ్రామానికి వచ్చి సమస్యను తెలుసుకున్నారు. గ్రామంలో తాగు నీటి సమస్య చాలా జటిలంగా ఉందని సిరికొండకు మంగళవారం వచ్చి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన నేపథ్యంలో బుధవారం ఎంపీడీవో శ్రీనివాస రావు, ఉప తహసీల్దార్ ఆనంద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హర్షద్ తదితరులు రామడుగు గ్రామానికి తరలివచ్చారు. దీంతో ఎంపీడీవో ఇతర అధికారులు బోరుబావులు తవ్వుకున్న రెతులను పిలిచి మాట్లాడారు. రోజు ట్యాంకు నిండే వరకు నీటిని ఇవ్వాలని సంబంధిత రైతులను ఒప్పించారు.

కూరగాయల పంట సాగుపై రైతులకు అవగాహన

ఆర్మూర్ అర్బన్ : జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జగిత్యాల విద్యార్థులు రైతులకు కూరగాయల పంట సాగుపై అవగాహన కల్పించారు. విశ్వ విద్యాలయం విద్యార్దులు సంతోష్ కుమార్, శశిధర్, మహేష్, ప్రవీణ్, భగవాన్, పదీప్, రైతులకు వంకాయ పంట సాగుపై పలు సూచనలు చేశారు. వంగలో కొమ్మకాయ తొలుచు పురుగు నుంచి రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలను రైతులకు వివరించారు. అధిక దిగుబడులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

బెటాలియన్‌లో తెలంగాణకు హరితహారం

డిచ్‌పల్లి: తెలంగాణకు హరితహారంలో భాగంగా తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో బుధవారం అసిస్టెంట్ కమాండెంట్లు దేవీదాస్, రమణాచారి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బెటాలియన్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ఏడవ పోలీస్ బెటాలియన్‌ను రాష్ట్రంలోనే హరిత బెటాలియన్‌గా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారాన్ని అందజేస్తున్నానని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

'ఇంటికి ఐదు మొక్కలను నాటుకోవాలి'

సిరికొండ : ఫలసహాయాన్నిచ్చే మొక్కలను ప్రతీ ఇంటి ముందర ఐదు చెట్లను నాటుకుంటే భవిష్యత్తులో ఆర్థిక వనరులు సమకూరుతాయని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా సమసన్యకర్త రాజేందర్ కోరారు. సిరికొండ మండలం మైలారం గ్రామంలో బుదవారం కళకారులు పాటలు పాడి హరిత హారం ఆవశ్యకతపై, స్వచ్ఛ భారత్ పథకంలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. రాజేందర్ మాట్లాడుతూ మానవ మనుగడ సాధించాలంటే చెట్ల జీవనాధారమని అన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ధర్పల్లి: విద్యుదాఘాతంతో మండలంలోని హొన్నాజీపేట్ గ్రామానికి చెందిన రాజయ్య (55) అనే వ్యక్తి బుధవారం రాత్రి మృతి చెందాడు. రాజయ్య డిష్ కేబెల్ కట్టడానికి ఇనుప పైపును బిగిస్తుండగ పైన ఉన్న 33/11కెవి విద్యుత్ తీగలకు ఇనుప స్తంభం తగలడంతో స్తంభాన్ని పట్టుకున్న రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంచార్జ్ ఎస్సై ఉపేంధర్‌రావ్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరాలో అవాంతరాలు

డిచ్‌పల్లి: బర్ధీపూర్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవాంతరాల కారణంగా అటు రైతులు, ఇటు వ్యాపారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. సబ్‌స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది సరఫరా విషయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మేయింటెనెన్స్ పేరుతో సరఫరాను ఇష్టారాజ్యంగా తొలగిస్తున్నారని రైతులు తెలిపారు. సరఫరా విషయంలో విద్యుత్ సిబ్బంది సరైన సమాధానం చెప్పడం లేదని విద్యుత్ బిల్లుల విషయంలో ముక్కుపిండి వసూలు చేసే సిబ్బంది సరఫరా అవాంతరాల విషయంలో ఎలాంటి నోరు మెదపడం లేదని వారన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇక నుంచి బర్ధీపూర్ సబ్‌స్టేషన్ నుంచి ఎలాంటి సరఫరా ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నిజామాబాద్ రూరల్: గుండారం గ్రామ పంచాయతీ పరిధి శాస్త్రినగర్‌లోని నిర్మలాభవన్ వృద్ధాశ్రమంలో మాజీ మంత్రి సుదర్శన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 11 గంటలకు రూరల్ కాంగ్రెస్ మైనార్టీ నేతలు ఆశ్రమంలో సుదర్శన్ రెడ్డి బర్త్‌డే కేక్ కట్ చేశారు. అనంతరం వృద్దులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

హలో..హలో.. రెంజల్ అధికారుల ఫోన్ నెంబర్లు

ఆర్ అండ్ బీ ఏఈ	9440818942	ఏవో	8886613140	ఎంఈవో	9440745676
ఇరిగేషన్ ఏఈ	9848563766	ఏపీఎం	8790990150	ఎస్ఐ	9490618017
ట్రాన్స్‌కో ఏఈ	9440811627	ఏపీవో	8897859596	పీహెచ్‌సీ	9885110255
హౌసింగ్ ఏఈ	9032692637	తహసీల్దార్	9491036915	ఎంపీడీవో	9849900110

నిర్లక్ష్యంగా పడేసిన దంత పరీక్షల కుర్చీ

నవీపేట: నవీపేట ప్రభుత్వ ఆసుపత్రిలో దంత పరీక్షల విభాగానికి సంబంధించిన కుర్చీని సిబ్బంది నిర్లక్ష్యంగా వరండాలో పడేశారు. ఓ పక్కన ఆసుపత్రిలో మరమ్మతులు జరుగుతుండగా వేల రూపాయల విలువైన దంత పరీక్షలకు సంబంధించిన కుర్చీపై సిమెంటు, దుమ్ము, ధూళి పడిఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పలుచోట్ల వైద్య పరికరాల కొరత ఉందని సిబ్బంది వాపోతుండగా, నవీపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న పరికరాల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహించడంపై స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.



నవీపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా పడేసిన దంత వైద్య పరీక్షల కుర్చీ

ఇంటర్వ్యూ

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



గోపాలకృష్ణ, ఎంపీడీవో, రెంజల్

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు?

ఎంపీడీవో: మండలంలో సుమారు 22 వేలకు పైగానే మొక్కలు నాటడం జరిగింది. వారం రోజుల్లో మరో పదివేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని మొక్కల నర్సరీలున్నాయి? అందులో ఎటువంటి మొక్కలు పెంచడం జరిగింది?

ఎంపీడీవో: మండలంలోని రెంజల్, బోర్గాం, దూపల్లి, సాటాపూర్, కళ్యాపూర్, కందకుర్తి నర్సరీల్లో సుమారు 80వేల మొక్కలు పెంచడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంపీడీవో: గ్రామాల్లో ప్రతిరోజూ తాగునీటి సరఫరా, మురికి కాలువలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం.

\- రెంజల్

నేడు పీఆర్టీయూ సమావేశం

రుద్రూరు: స్థానిక బాలికల పాఠశాలలోని విద్యావనరుల కేంద్రంలో గురువారం పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు యూనియన్ మండల అధ్యక్షుడు విఠల్‌రెడ్డి తెలిపారు.

5న రిక్రూట్‌మెంట్ డ్రైవ్

బోధన్: స్థానిక ఎన్నీ డిగ్రీ కళాశాలలో ఈ నెల 5వ తేదీన నిరుద్యోగ యువత కోసం రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు టాస్క్ మేనేజర్ సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల్ సిలంపూర్ రవిపటేల్ తెలిపారు. అపోలో మేడ్ స్కిల్స్ ఆధ్వర్యంలో డ్రైవ్ జరుగుతుందన్నారు. వివరాలకు 9393318697 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

'హరితహారం లక్ష్యాన్ని పూర్తిచేయాలి'

కోటగిరి: మండలంలో హరితహారం లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో అత్తరుద్దీన్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు పూర్తిస్థాయిలో నాటకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో 40వేల మొక్కలను నాటడంతోపాటు, వాటిని సంరక్షించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషిచేయాలన్నారు. ఏపీవో రమణ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ టౌన్: జీవకోటికి ప్రాణవాయువు నందించే మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతిఒక్కరిదని సాయి ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు పద్మాసింగ్ అన్నారు. పట్టణంలోని రాకాసిపేటలో బుధవారం ఇంటింటికీ ఒక్కో మొక్కను పంపిణీ చేశారు. మదన్‌సింగ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: నవీపేట పంచాయతీ పరిధి దర్యాపూర్‌తండాలో ఎస్ఐ రవీందర్‌నాయక్ మొక్కలను పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా ప్రతీ ఇంటి ఆవరణ, పాఠశాలలు, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలని కోరారు. సర్పంచ్ కపిల, భూంరెడ్డి, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూములను గుర్తించాలి'

రుద్రూరు: మండలంలోని ఆయా గ్రామాల్లోనున్న ప్రభుత్వ భూములను గుర్తించాలని బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయని రికార్డులను పరిశీలించారు. అనంతరం అంబం(ఆర్), చిక్కడ్‌పల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములను పరిశీలించారు. ప్రభుత్వ భూములు కబ్జాలో ఉంటే వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆమెవెంట తహసీల్దార్ డేవిడ్‌బ్రాబాస్, వీఆర్వో శ్రీనివాస్ తదితరులున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

విజయ డెయిరీని పరిశీలించిన జీఎం

నవీపేట: మండల కేంద్రంలోని విజయ డెయిరీ కేంద్రాన్ని బుధవారం నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూదనరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పాల నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేశారు. జిల్లాలో 98 పాల సహకార కేంద్రాలున్నాయని, మూడు నెలల్లో వంద పాల సహకార కేంద్రాల ఏర్పాటు జరుగుతుందన్నారు. జిల్లాలో 215 విజయ డెయిరీ పాలకేంద్రాలున్నాయని, వీటి ద్వారా ప్రతిరోజూ 18వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామన్నారు. తెలంగాణలో పాల సేకరణలో నిజామాబాద్ జిల్లా రెండోస్థానంలో నుందని ఆయన పేర్కొన్నారు. నిజామాబాద్ డెయిరీ మేనేజర్ దస్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

'దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలి'

బోధన్ రూరల్: సంగారెడ్డిలో ఈ నెల 27వ తేదీనుంచి మూడురోజులపాటు నిర్వహించనున్న దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు పీ.కవితారెడ్డి కోరారు. మండలంలోని చిన్నమావందిలో బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నవీన్, గంగారాం, లక్ష్మణ్, గోదావరి, గోదావరి, కమల పాల్గొన్నారు.

లెన్స్‌స్టోరీ

సంతలో సౌకర్యాలు కల్పించరూ..



బోధన్ సంత ప్రాంతం

బోధన్ పట్టణంలోని సంతలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. క్రయ, విక్రయదారులకు కనీసం తాగునీటి వసతి కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. తైబజార్ నిర్వాహకులు, మున్సిపల్ అధికారులు సంతలో సౌకర్యాలు కల్పించకపోవడంతో వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పన్ను వసూలు చేస్తున్న నిర్వాహకులు సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి తాగునీటి వసతితోపాటు సంతలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

\- బోధన్ టౌన్

పాఠశాలల సమస్యలపై పీడీఎస్‌యూ సర్వే

బోధన్ టౌన్: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై బుధవారం పీడీఎస్‌యూ నాయకులు సర్వే నిర్వహించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పలు పాఠశాలల్లోని సమస్యలపై నాయకులు అధ్యయనం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, తరగతి గదుల కొరత, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు తదితర అంశాలపై వీరు సర్వే జరిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శివకుమార్, కిరణ్, సందీప్, రవి, జలరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీమంత్రి జన్మదిన వేడుకలు

బోధన్/ఎడపల్లి/నవీపేట/రెంజల్: మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం హైదరాబాద్ పీఎస్ఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని బోధన్, ఎడపల్లి, రెంజల్, నవీపేట మండలాల ముఖ్య నాయకులు తరలివెళ్లి మాజీ మంత్రిని పూలమాలలు, శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీలు గంగాశంకర్, మొబీన్‌ఖాన్, జడ్పీటీసీలు నాగభూషణంరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మల్యాద్రిరెడ్డి, మాసాల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుణప్రసాద్, గణపతిరెడ్డి, ఎల్లయ్యయాదవ్, సత్యం, పోతారెడ్డి, బీర్కూర్ బుజ్జి, హరికాంత్‌చారి, కౌన్సిలర్లు దాము, పౌల్, నక్క లింగారెడ్డి, రఫీ, కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అలాగే బోధన్, ఎడపల్లి, నవీపేట, రెంజల్ మండలాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బోధన్‌లో ఎంపీపీ గంగాశంకర్, పట్టణ అధ్యక్షుడు గుణప్రసాద్, ధూలిపాల పౌల్, అబీద్అలీసేట్, దామోదర్‌రెడ్డి, రఫీ, ఎడపల్లిలో ఎంపీపీ రజితాయాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్, మాజీ అధ్యక్షుడు ఎల్లయ్యయాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఫర్హన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పరిగె అనిత, మాజీ ఎంపీపీ గైని పోచయ్య పాల్గొన్నారు. అలాగే నవీపేటలో ఎంపీపీ రాజేందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, బినోల పీఏసీఎస్ ఛైర్మన్ కిషోర్‌రావు, ఎంపీటీసీ సూరిబాబు, మోస్రా సాయిరెడ్డి, రెంజల్‌లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి, ఎంపీపీ మొబీన్‌ఖాన్, జడ్పీటీసీ నాగభూషణంరెడ్డి, సర్పంచ్ మహ్మద్ జావీద్, జిల్లా నాయకుడు శంకర్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు లతీఫ్, దూపల్లి సొసైటీ మాజీ ఛైర్మన్ రాములు, సీడీసీ మాజీ డైరెక్టర్ సాయిబాబాగౌడ్, మహిళా అధ్యక్షురాలు ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.



దివ్యాంగ పిల్లల మధ్య సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

'కాంగ్రెస్‌ది కపట ప్రేమ'

రుద్రూరు: రైతులపై కాంగ్రెస్ కపట ప్రేమ ప్రదర్శిస్తుందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ అన్నారు. స్థానికంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, సీఎం కేసీఆర్, మంత్రి పోచారం రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయానికి నిరంతర తొమ్మిది గంటల కరెంటు, ప్రతి ఎకరాకు నాలుగు వేల రూపాయల పెట్టుబడి వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుంటే రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ పార్టీ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సంజీవ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ పత్తి రాము, నాయకులు బొట్ల గజేందర్, లింగం, నరేందర్, పార్వతి ఉన్నారు.

'గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలి'

బోధన్ టౌన్: బోధన్ డిపో పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఏబీవీపీ బోధన్ శాఖ నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. డిపో పరిధిలోని టాక్లీ, దోమలెడ్గి, ఖండ్‌గావ్, రెంజల్, సుంకిని, చింతకుంట, తిమ్మాపూర్, మోస్రా, సోంపూర్ గ్రామాలకు విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను నడపాలన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో ఏబీవీపీ నాయకులు హన్మంత్‌రావు, మహేష్, రాహుల్, ప్రకాష్, చిన్న, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

కోటగిరి: మండల కేంద్రంలో బుధవారం ఏఎస్ఐ హన్మాండ్లు వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానా విధించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండాలని సూచించారు. ఇరవైమంది వాహనదారులకు జరిమానాలు విధించారు.